RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం

విలేకరులు కావలెను

నేటి సత్యం పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

రంగారెడ్డి: ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 148 మంగళవారం 17-6-2025 పేజీలు : 08

## హరీష్ రావుకు మంత్రి దామోదర రాజనర్సింహ కౌంటర్



హైదరాబాద్: మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం అంటే పేపర్ల మీద జీవోలు ఇవ్వడం కాదని మాజీ మంత్రి హరీష్ రావుకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. కాలేజీకి బిల్డింగ్‌లు ఉండాలి, ఎంబిబిఎస్ సీట్లకు అనుగుణంగా హాస్పిటల్ ఉండాలి.. ఫాకల్టీ, హాస్పిటల్‌లో, కాలేజీలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండాలి.. విద్యార్థులకు హాస్టల్స్ ఉండాలి. ఇలా

మిగతా 2లో

## బనకచర్లపై నిర్ణయం తీసుకోలేదు



హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఎ టువంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అ ధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుపై సమర్పించిన ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ (పీఎఫ్ఆర్)ను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేయాల్సి ఉందని చెప్పారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర కా ర్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బనకచర్లపై తెలంగాణ నుంచి లేవనెత్తిన అంశంపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఒక నివేదిక కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు, సెంట్రల్ వాటర్ కమిషన్‌కు

మిగతా 2లో

## మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ



న్యూఢిల్లీ : సైప్రస్‌కు భారత్ అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తెలిపారు. మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం అని అన్నారు. సైప్రస్ దేశం నుంచి ప్రధాని మీడియాతో మాట్లాడుతూ..సైప్రస్ కు యూరోపియన్ యూనియన్ అధ్యక్ష పదవిఅవకాశం రావడంపై భారత్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. సైప్రస్ నాయకత్వంలో యూరోపియన్ మరింత మెరుగైన సంబంధాలు ఏర్పడతాయని, భద్రతా మండలిలో భారత్ కు శాశ్వత సభ్యత్వం కోసం సైప్రస్ యూరోపియన్ యూనియన్ మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. సైప్రస్ పర్యటన సరికొత్త అధ్యాయం లిఖించేందుకు సువర్ణావకాశం అని మోడీ చెప్పారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన ద్వైపాక్షిక సంబంధాలకు పునాది అని భారత్- సైప్రస్ సంబంధాలు ఉన్నత శిఖరాలకు చేరుకుంటాయని మోడీ పేర్కొన్నారు.

# త్వరలోనే పల్లెపోరు




హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సిఎం రేవంత్‌రెడ్డి మంత్రులను ఆదేశించినట్టుగా తెలిసింది. స్థానిక సంస్థలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో కేడర్‌ను ఆ ఎన్నికలకు సన్నద్ధం చేయాలని ఆయన మంత్రులతో పేర్కొన్నట్టుగా సమాచారం. మంత్రులు, జిల్లాల ఇంచార్జ్‌లు, ఎంపిలు, ఎమ్మెల్యేలు కేడర్‌ను సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించినట్టుగా తెలిసింది. రైతుల అకౌంట్లలో రైతు భరోసా జమ కాగానే ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించినట్టు సమాచారం. దీంతోపాటు మంత్రులు ఏదీ పడితే అది మాట్లాడవద్దని, వివాదాస్పదం కావొద్దని సిఎం రేవంత్ మంత్రులకు సూచించినట్టుగా తెలిసింది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సోమవారం సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అం శాలు ఈ సమావేశంలో చర్చకు వచ్చినట్టుగా తెలిసింది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు, రైతు భరోసా వంటి అంశాలపై చర్చించినట్టుగా సమాచారం.

- స్థానిక సమరానికి క్యాడర్‌ను సన్నద్ధం చేయాలి
- జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు స్థానికనేతలతో సమన్వయంచేసుకోవాలి
- మంత్రులతో జరిగిన సమావేశంలోసిఎం రేవంత్
- ఏది పడితే అది మాట్లాడి వివాదాస్పదం కావొద్దు మంత్రులకు ముఖ్యమంత్రి సూచన

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 34 ప్రభుత్వ వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళికను తక్షణం రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు రాష్ట్రంలోని ప్రతీ వైద్య కళాశాల పరిస్థితిని సమీక్షించేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఆ కమిటీ ప్రతి కళాశాలను ప్రత్యక్షంగా సందర్శించి, సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) లేవనెత్తిన సమస్యలపై ముఖ్యమంత్రి తాజాగా తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈసందర్భంగాముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉద్యోగ నియామకాలు, బోధన సిబ్బంది ప్రమోషన్లు, అనుబంధ ఆసుపత్రుల్లో పడకల పెంపు, అవసరమైన వైద్య పరికరాల సమకూర్పు, ఖాళీ పోస్టుల భర్తీ వంటి అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో ఎలాంటి జాప్యం చేయదని, అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేస్తామని చెప్పారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల విషయాలు ఉంటే వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించారు. వాటిని

మిగతా 2లో



## ఇజ్రాయెల్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ దాడి

- భీకరస్థాయిలో ఇజ్రాయెల్ దాడులు అణుకేంద్రాలు, చమురు క్షేత్రాలే
- టార్గెట్ బంకర్‌లో తలదాచుకున్న ఇరాన్ సుప్రీం ఖమేనీ ఎన్‌పిటి నుంచి వైదొలుగుతామని ఇరాన్ ప్రకటన మాపై ఇజ్రాయెల్ అణుదాడి చేస్తే పాక్ ప్రతీకార దాడి చేస్తుందన్న ఇరాన్ నేతలు ఖండించిన పాకిస్తాన్
- టెహ్రాన్ నుంచి ఖోమ్ నగరానికి భారతీయ విద్యార్థుల తరలింపు

టెల్అవీవ్: ఇరాన్‌లోని అత్యంత కీలక స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు సాగుతున్నాయి. టెహ్రాన్ అగ్నిగుండంగా మారింది. సోమవారం కూడా ఇరాన్‌లోని అణు కేంద్రాలు, చమురు క్షేత్రాలను లక్షంగా చేసుకుని తాము క్షిపణి దాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) ప్రకటించింది. ఇరాన్ లోని సైనిక కేంద్రాలు, అణు కేంద్రాలు లక్షంగా చేసుకుని దాడులు సాగిస్తామని , దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంతాలలో ఉండే పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఇజ్రాయెల్ ముందస్తు హెచ్చరికలు వెలువరించింది. ఇప్పటికే 210 ప్రాంతాలను ఎంచుకుని దాడులు జరిపినట్లు ఇరాన్ ప్రతిఘటన నామమాత్రంగానే ఉన్నట్లు అధికారికంగా తెలిపారు ఇక దాడులతో ఇరాన్ అగ్రశ్రేణి నాయకత్వంలో కలవరం చెలరేగింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆగకుండా భీకర రీతిలో టెహ్రాన్, ఇతర ప్రాంతాల్లో ఇజ్రాయెల్ క్షిపణి దాడులు

మిగతా 2లో

## అవినీతి ఎక్కడుందో చెప్పాలి

- ఎసిబి అధికారులనే నిలదీశా
- ఒకే ప్రశ్నను తిప్పితిప్పి అడిగారు
- ఇదో లొట్టపీసు కేసు.. రేవంత్‌రెడ్డి
- ఓ లొట్టపీసు సిఎం మమ్మల్ని జైల్లో పెట్టి పైశాచిక ఆనందంపొందాలని సిఎం ప్రయత్నం
- తెలంగాణ ప్రతిష్ఠ పెంచాను
- తప్ప తప్పు చేయలేదు ఈకార్
- కేసులో విచారణ అనంతరం కెటిఆర్



2లో

## పోలవరంలో మార్పులు.. తెలంగాణకు శాపాలు

- టిఒఆర్ మార్పులను కేంద్రం తిరస్కరించాలి
- ట్రిబ్యునల్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం
- ఎలాంటి అనుమతులు లేకుండా కృష్ణా, గోదావరిలపై ప్రాజెక్టుల నిర్మాణం ఈ అక్రమప్రాజెక్టులను తక్షణమే అడ్డుకోండి
- కేంద్ర పర్యావరణశాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి లేఖ

హైదరాబాద్ : పోలవరం ప్రా జె క్టుకు సంబంధించిన టి.ఓ.ఆర్ మార్పులను కేంద్రప్రభుత్వం తిరస్కరించాలని రాష్ట్ర శాఖమంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం కేంద్ర పర్యవరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యా దవ్‌కు బహిరంగ లేఖ రాశారు. ఎపి ప్రభుత్వం పర్యావరణ అనుమతులతో పాటు ట్రిబ్యునల్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నదని, ఇది ముమ్మాటికి తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ఎపి ప్రభుత్వం గోదావరి, కృష్ణా పరివాహక



మిగితా 2లో

## సివిల్ దుస్తుల్లో వస్తే అధికారిక విధులుగా భావించలేం : సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ: సివిల్ దుస్తుల్లో వస్తే అధికారిక విధులుగా భావించలేమని పోలీసులకు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సివిల్ దుస్తుల్లో వచ్చి కారు డ్రైవర్‌పై కాల్పులు జరపడంపై నమోదైన కేసులో విచారణ కొనసాగాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈమేరకు 9 మంది పంజాబ్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. పోలీసులపై సాక్షాలను ధ్వంసం

మిగితా 2లో

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 17 జూన్ 2025

# త్వరలోనే పల్లెపోరు

పరిష్కరించేందుకు కేంద్ర మంత్రి జేపీ నడ్డా, సంబంధిత అధికారులతో సంప్రదిస్తామన్నారు. ఇదే సందర్భంలో నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఓ ఆప్షనల్ సబ్జెక్టుగా ప్రవేశపెట్టాలని సీఎం సూచించారు. జపాన్‌లో నర్సింగ్ సిబ్బందికి భారీగా డిమాండ్ ఉందని, దీనికి జపాన్ ప్రభుత్వం నుంచి మద్దతు లభించనుందని తెలిపారు. ఇక ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల పని సమయాల పర్యవేక్షణకు ప్రత్యేక యాప్ వినియోగంపై అధ్యయనం చేయాలన్నారు. విద్యా, వైద్య రంగాలు రాష్ట్రాభివృద్ధికి కీలకమైనవని గుర్తుచేసిన సీఎం, ప్రతి నెల మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "రైతు నేస్తం" కార్యక్రమంలో రైతుల ప్రాధాన్యతను హైలైట్ చేస్తూ ఎంతో హృదయపూర్వకంగా మాట్లాడారు. రైతుల ఆశీర్వాదం లేకుండా ఎవ్వరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరని సీఎం అన్నారు. ఎమ్మెల్యేగా గెలవాలన్నా, పార్లమెంటుకు వెళ్లాలన్నా, ముఖ్యమంత్రి అవ్వాలన్నా రైతుల మద్దతే కీలకం అని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. గతంలో పదవులు అనుభవించిన వారు పదేళ్లు అధికారంలో ఉండి రైతులకు ఏమీ చేయకుండా, ఇప్పుడు వీధివీధి నాటకాలు వేస్తున్నారని విమర్శించారు.

గత ప్రభుత్వ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను దిగజార్చి వదిలేసినారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో వారు సృష్టించిన విధ్వంసం వందేళ్లకైనా కోలుకోవడం కష్టం అని అన్నారు. అద్దాల మేడలు కట్టి, రంగుల గోడలు చూపించి ప్రజలను మభ్యపెట్టారని, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణ మాఫీ చేయలేని దౌర్భాగ్య స్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారని విమర్శించారు.

గత ప్రభుత్వం "వరి వేస్తే ఉరే" అని బెదిరించిందిబీ కానీ "వరి వేసుకోండి, చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం" అని హామీ ఇచ్చిన ప్రజల ప్రభుత్వం మనది అని అన్నారు. పేదలకు సన్న బియ్యం అందించేందుకు, రైతులను సన్న బియ్యం పండించమని ప్రోత్సహించాము. రూ.500 బోనస్ ప్రకటించి, రాష్ట్రంలో 60 శాతం సన్న బియ్యం పండించగలిగాము. ఇది పేదలకు బియ్యం లభ్యతకు దోహదపడిందన్నారు.

ఈ విధంగా తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని.. రైతుల కళ్లలో ఆనందాన్ని చూడటం ముఖ్యమంత్రిగా తనకు అత్యంత సంతృప్తికరమైన విషయమని ఆయన అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంపై రూ. 8 లక్షల 20 వేల కోట్ల అప్పు మోపారని, దీనివల్ల నడుం వంగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వాళ్ళు ఇప్పుడు మనల్ని విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఒక్కొక్కటిగా అన్ని సవాళ్లను అధిగమిస్తూ, రాష్ట్రాన్ని మళ్లీ నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు.

**9 రోజుల్లో 9 వేల కోట్లు – రైతు భరోసా విజయవంతం**

ఇన్ని కష్టాలు ఉన్నా, కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతులకు అందించే విధంగా "రైతు భరోసా" కార్యక్రమాన్ని ప్రారంభించాం. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని విశ్వాసం. గత 18 నెలల్లోనే రైతుల కోసం రూ. లక్ష కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం ఇదేనని గర్వంగా చెప్పారు.

**గ్రామ సభలు – ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ**

గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే స్థితికి తీసుకొచ్చాం. ప్రతిపక్షాలు మాత్రం చావులను రాజకీయానికి వాడుకుంటూ అధికారంలోకి రావాలనే దురాలోచనతో ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు.

"కొంత కాలమైనా సమయం ఇవ్వరా? సరిదిద్దుకునే అవకాశం ఇవ్వరా?" అని ప్రజలకు, విపక్షాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొచ్చుకెళ్లి ఫోన్ ట్యాపింగ్ వరకు చేసిన దుర్వినియోగాన్ని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను కల్పించామని అన్నారు.

**ఉద్యోగ నియామకాలలో వేగం – రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు**

ఏడాదిలో 60,000 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేసిన ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు. "మీ భవిష్యత్ బాగుంటేనే మాకు ఆనందం. ఆ దిశగా మిమ్మల్ని తీర్చిదిద్దడమే మా కర్తవ్యం" అని అన్నారు. రైతులకు సోలార్ పంపుసెట్లు, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై అవగాహన కల్పించేలా కలెక్టర్లకు సీఎం ఈ వేదిక నుంచే ఆదేశాలు జారీ చేశారు. రైతులు పంట మార్పిడి చేయాలని సూచించారు. భూమి రైతుకు ఆత్మగౌరవం, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఎవరు ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా వచ్చే పదేళ్లు మన ప్రభుత్వమే ఉంటుందని ధైర్యంగా చెప్పారు. చివరగా రాష్ట్రాన్ని బొందల గడ్డగా మార్చిన వారు ఇప్పుడు సిగ్గు లేకుండా మనల్ని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బనకచర్లపై నిర్ణయం తీసుకోలేదు

ఇచ్చిందని తెలిపారు. జల ఒప్పందాలపై విధానాలు, నిబంధనలు, నదులపై ఉన్న మార్గదర్శకాలు, అనేక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ సమగ్రంగా పరిశీలన జరుపుతుందని వెల్లడించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. అయితే కొంతమంది దుందుడుకు విధానంతో కేంద్రమంత్రులు ఏం చేస్తున్నారంటూ బీజేపీపై విమర్శలు చేయడం సమంజసం కాదని తెలిపారు. ఇప్పటివరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎటువంటి సమాచార మార్పిడి జరగలేదని, ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించుకోవాల్సిన అవసరం ఉందని కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

గతంలో కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభిస్తున్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ –రెండు తెలుగు రాష్ట్రాల్లో గుణాత్మక మార్పు వచ్చిందని చెబుతూ భేషజాలు లేవు, బేసిన్ల గొడవ లేదు, అపోహలు లేవు, వివాదాలు అక్కర్లేదు, వివాదాలే కావాలంటే మరో తరానికి కూడా మనం నీళ్లు ఇవ్వలేము' అని అన్న సంగతిని గుర్తు చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణ నుంచి మూడు టీఎంసీల నీరు తన్నుకుపోతున్న సమయంలో కేసీఆర్ ఫాంహౌస్‌లో ఉండి స్పందించలేదని అన్నారు. కాళేశ్వరం విషయంలో అప్పుడు, ఇప్పుడూ బీజేపీ ఒకే మాట చెబుతోందని కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో దోపిడీ జరిగిందని, ఆర్థికంగా, సాంకేతికంగా ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల పరంగా అనేక అనుమానాలు ఉన్నాయని తెలంగాణ ఇరిగేషన్ రంగానికి చెందిన నిపుణులు అప్పుడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కాళేశ్వరం అవినీతిపై సీబీఐ దర్యాప్తు కోరాం, ఇప్పుడు కూడా అదే డిమాండ్ చేస్తున్నామని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

**42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి**

గడచిన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన షెడ్యూల్ ఇప్పటికే దాటిపోయి చాలా ఆలస్యం అయ్యిందని తక్షణమే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. తెలంగాణలో పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నేపథ్యంలో ప్రజాస్వామ్యస్ఫూర్తికి అనుగుణంగా ఈ ఎన్నికలను నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తోందని అన్నారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ముందుగానే ప్రకటించి, పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సరైన అవగాహనతో ఎన్నికల్లో పాల్గొనేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి స్వతంత్రంగా, సంపూర్ణంగా పాల్గొని అన్ని స్థానాల్లో కూడా పోటీ చేస్తుందని పునరుద్ఘాటించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నూతన యువతను స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేలా ప్రోత్సహిస్తామని తెలిపారు.

**ఫోన్ ట్యాపింగ్ కేసులో సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశాం**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సమగ్ర విచారణ జరిగి దోషులకు శిక్షపడేలా సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ బీజేపీ తరఫున రాష్ట్రహైకోర్టులో పిటిషన్ వేశామని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా హైకోర్టు తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రజావ్యతిరేక చర్యలపై సీబీఐ విచారణ జరపాలని సుద్దపూసలా మాట్లాడుతూ ఉత్తరం రాసిందని గుర్తు చేస్తూ మరి ఇప్పుడు ఆ మాటలు ఎటుపోయాయని కేంద్రమంత్రి ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణ ఎందుకు అడగటం లేదని నిలదీశారు.

గత ప్రభుత్వం హైకోర్టుకు సూచించినట్లు న్యాయవాదుల ఫోన్లు, అనేక మంది వ్యాపారస్తులు, సినిమా నటులు, ఇతర ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. చివరకు నాతో పాటు బీజేపీ ఆఫీసులో పనిచేసే సిబ్బంది, బీజేపీ నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు ఇచ్చిన నివేదికలో పేర్కొందని అన్నారు. ఈ పరిస్థితిలో వాస్తవాలను విచారించేందుకు సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని హైకోర్టును ఆశ్రయించామని వివరించారు.

**కేంద్ర జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తి**

కేంద్ర ప్రభుత్వం 16 ఏళ్ల తర్వాత చేపట్టనున్న ఈ జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తవుతుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో జనగణనతో పాటే కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. జనగణన కోసం 34 లక్షల గణకులు, సూపర్వైజర్లు, 1.34 లక్ష మంది సిబ్బంది పనిచేస్తారని చెప్పారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ పూర్తిగా డిజిటల్ విధానంలో ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి వివరాలు భద్రంగా ఉండేలా అనువైన యాప్ రూపకల్పన జరుగుతోందని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక మొదటిసారి బీసీ జనాభా లెక్కల సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతోందని చెప్పారు.

# అవినీతి ఎక్కడుందో చెప్పాలి

**హైదరాబాద్ :** తెలంగాణ ప్ర తిష్టను ఆకాశమంత ఎత్తుకు తీసుకుపోయే ప ని చేశానే కానీ తాను ఎలాంటి తప్పు చేయలేద ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అ న్నారు. నాలుగు గోడల మధ్య కాదు..నాలుగు కోట్ల మంది ముందు ఫార్ములా ఈ రేసు గు రించి అసెంబ్లీలో చర్చిద్దామంటే రేవంత్ రెడ్డి పారిపోయారని విమర్శించారు. రూ.50 లక్ష ల డబ్బుల బ్యాగుతో అడ్డంగా దొరికి నెల రో జులు జైల్లో ఉన్న రేవంత్ రెడ్డి, తమను కూడా ఏదో ఒక కేసులో ఇరికించి జైలుకు పంపాలన్న శాడిస్ట్ ఆలోచనతో ఉన్నాడని కెటిఆర్ ఆరోపించారు.

అందులో భాగంగానే తెలంగాణ సాధించిన కెసిఆర్‌ను, మాజీ మంత్రి హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ ముందుకు, తనను ఎసిబి విచారణకు పిలుస్తున్నాడని చెప్పారు. ఇవన్నీ లొట్టపీసు కేసులు అని, రేవంత్ రెడ్డి ఓ లొట్ట పీసు ముఖ్యమంత్రి అంటూ ఘాటు విమర్శలు చేశారు. ఫార్ములా ఈ–కార్ రేసింగ్ కేసులో సోమవారం కెటిఆర్ అవినీతి నిరోధక శాఖ(ఎసిబి) విచారణ కాగా, ఆయనను సుమారు 8 గంటలపాటు ఎసిబి ప్రశ్నించింది. అవసరమైతే మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని ఎసిబి అధికారులు కెటిఆర్‌కు తెలిపారు. విచారణ ముగిసిన తర్వాత కెటిఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ బిఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి హరీష్‌రావు, ఇతర నాయకులతో కలిసి కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. ఎసిబి విచారణలో ఉదయం నుంచీ ఒకటే ప్రశ్న తిప్పి తిప్పి అడిగారని మండిపడ్డారు. అసలు ఈ కేసులో అవినీతి ఎక్కడ ఉందని ఎసిబి అధికారులనే తానే ప్రశ్నించినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి జైలుకెళ్లినందుకు, తమల్నీ కూడా జైల్లో పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు.

తమను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. తనను అరెస్ట్ చేస్తే చేసుకోండని ఎసిబి అధికారులకు చెప్పానని, అదే చేసి ఉంటే జైల్లో విశ్రాంతి తీసుకుంటానని తెలిపారు. ఇలా తనపై వందల కొద్దీ కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా భయపడేది లేదని కెటిఆర్ తేల్చి చెప్పారు. దేశంలో ఏ రాజకీయ నాయకుడు సాహసించని లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమని తానంటే రావడానికి రేవంత్ రెడ్డికి ధైర్యం లేదని కెటిఆర్ ఎద్దేవా చేశారు. మొదటి సంవత్సరం ఫార్ములా రేసు విజయవంతం కావడంతో రెండవ సంవత్సరం కూడా ఎలాగైనా హైదరాబాద్‌లోనే నిర్వహించాలని బిఆర్ఎస్ ప్రభుత్వం విధానపర నిర్ణయం తీసుకుందని, అందులో భాగంగానే నిర్వహణ సంస్థ బ్యాంకు ఖాతాకు డబ్బులు పంపించిన విషయాన్ని ఎసిబి అధికారులకు వివరించానని తెలిపారు.

ఇందులో అవినీతి ఎక్కడ ఉందని తాను అధికారులను ప్రశ్నిస్తే వారి దగ్గరి నుంచి ఎలాంటి సమాధానం రాలేదన్నారు. అసలు కరప్షనే జరగని ఓ తుపేల్ కేసులో ఎసిబిని ఇన్వాల్వ్ చేయడాన్ని తన 26 సంవత్సరాల కెరీర్‌లో చూడనే లేదని మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా కెటిఆర్ ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి రాసిచ్చిన పనికిమాలిన ప్రశ్నలనే పొద్దుటి నుంచి అటుతిప్పి ఇటు తిప్పి ఎసిబి అధికారులు అడిగారని చెప్పారు. ఒకవేళ ప్రభుత్వ పెద్దల నుంచి అరెస్ట్ చెయ్యాలని ఒత్తిడి ఉంటే బేషుగ్గా చేసుకోవచ్చని అధికారులకు చెప్పానని తేల్చిచెప్పారు. అవసరమైతే తెలంగాణ కోసం మరోసారి జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధమని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడేవారు బిఆర్ఎస్‌లో ఎవరూ లేరని అన్నారు.

**నోటీసులు రావడం పాత చింతకాయ పచ్చడిలా మారింది**

కాంగ్రెస్ నేతలకు పరిపాలన చేతకాదు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దమ్ము లేదని కెటిఆర్ పేర్కొన్నారు. దద్దమ్మ రాజకీయాలతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

అక్రమ కేసుల్లో తమకు నోటీసులు రావడం పాత చింతకాయ పచ్చడిలా మారిందని అన్నారు. బిఆర్ఎస్ కేడర్ వీటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. పెడితే ఒక 15 రోజులు తనను జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందడం తప్ప ఇంకేం చేయలేడని తేల్చిచెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయి ఉండి జై తెలంగాణ అనకపోతే, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిరోజు కించపరిస్తే, తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రం అని అంటే, ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు..దొంగను చూసినట్టు చూస్తున్నారంటే బరాబర్ రేవంత్ రెడ్డిని హౌలా అనే అంటామని కెటిఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**కాళేశ్వరం గొప్పదనాన్ని ప్రజలకు తెలియచేయడానికి కార్యక్రమాలు**

2019 జూన్ 21 నాడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసి ఆరు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కాళేశ్వరం గొప్పదనాన్ని ప్రజలకు తెలియచేయడానికి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిగీసి కాంగ్రెస్ పార్టీ నాయకులను ఫుట్‌బాల్ ఆడి చిత్తుచిత్తుగా ఓడించడం మీద బిఆర్ఎస్ నాయకులు దృష్టి పెట్టాలని అన్నారు. పొద్దుటి నుంచి ఓపికగా తనకోసం ఎదురు చూసిన ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, పార్టీ కార్యకర్తలు,నాయకులకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.

**జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదు: కెటిఆర్**

తనకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. ఎసిబి విచారణకు వెళ్లే ముందు మాజీ మంత్రి హరీష్‌రావు, బిఆర్ఎస్ నేతలతో కలిసి కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కెసిఆర్, హరీష్‌రావును కాళేశ్వరం కమిషన్ ఎదుట కూర్చోబెట్టి రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. ఇప్పటికే మూడుసార్లు పిలిచారని, 30 సార్లు పిలిచినా విచారణకు వెళ్తానని స్పష్టం చేశారు. తనను అరెస్టు కూడా చేయవచ్చని, అయితే తెలంగాణ కోసం గతంలోనే జైలుకు వెళ్లి వచ్చానని వ్యాఖ్యానించారు. మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదని తేల్చిచెప్పారు. ఒక్కసారి కాదు వందసార్లయినా జైలుకు వెళ్తానని పేర్కొన్నారు. కానీ కెసిఆర్ లక్షల సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు ఉందా..? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫార్ములా –ఈ కార్ రేసులో ఎలాంటి తప్పు చేయలేదని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డిపైన కూడా ఎసిబి కేసులు ఉన్నాయని, లై డిటెక్టర్ పరీక్షలకు సిద్ధమా..? అని కెటిఆర్ మరోసారి సిఎంకు సవాల్ విసిరారు. అక్రమ కేసులకు భయపడం అని, అరెస్ట్ చేసినా వెనక్కు తగ్గం అని స్పష్టం చేశారు. జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

**18 నెలల్లో కెటిఆర్‌పై 14 కేసులు పెట్టారు: హరీష్‌రావు ధ్వజం**

సిఎం రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కెటిఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ హరీష్‌రావు ఆరోపించారు. 18 నెలల రేవంత్‌రెడ్డి పాలనలో కెటిఆర్‌పై 14 కేసులు పెట్టారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా రేవంత్ రెడ్డి నెరవేర్చలేదని పేర్కొన్నారు. మాట తప్పినందుకు రేవంత్ రెడ్డిపై కేసు పెట్టాలని అన్నారు. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి మాట తప్పిన రేవంత్‌రెడ్డి ఏం చేయాలని ప్రశ్నించారు. భారతదేశంలో అనేక రాష్ట్రాలు ఈ ఫార్ములా రేసింగ్ కోసం పోటీపడుతుంటే కెటిఆర్ తన శక్తి యుక్తులను ఉపయోగించి ఈ రాష్ట్ర గౌరవాన్ని పెంచే విధంగా హైదరాబాద్‌కు ఫార్ములా ఈ రేసును తీసుకువచ్చారని తెలిపారు.

# హరీష్ రావుకు మంత్రి దామోదర రాజనర్సింహ కౌంటర్

అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తేనే కాలేజీ ఏర్పాటు చేసినట్టు అని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం గాల్లో మేడలు, కాగితాలపై కాలేజీలను చూపించి, వైద్య విద్యను గత ప్రభుత్వం నాసిరకంగా మార్చిందని విమర్శించారు. సరైన ప్రణాళిక లేకుండా, ఫాకల్టీని నియమించకుండా, బిల్డింగులు కట్టకుండా, మౌలిక వసతులు కల్పించకుండా మెడికోల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టారని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు కాలేజీలకు ఎన్ఎంసీ నోటీసులు రాగానే దొంగ ఏడుపులు ఏడుస్తూ, పిల్లలను తల్లిదండ్రులను భయాందోళనకు గురిచేసేలా ట్వీట్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో నోటీసులే రానట్టుగా, నోటీసులు రావడం ఇదే మొదటిసారి అన్నట్టుగా వ్యవహరిస్తూ హరీశ్‌రావు మరోసారి తన గోబెల్స్ మనస్తత్వాన్ని చాటుకున్నారని మంత్రి దామోదర విమర్శించారు.

మీరు నాశనం చేసిన ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థను మేము గాడిలో పెడుతున్నామని హరీష్‌రావును ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఏడాదిన్నరలో ఆరోగ్యశాఖలో 8 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని, ప్రతి కాలేజీకి, హాస్పిటల్‌కు బిల్డింగులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ఫాకల్టీని నియమిస్తున్నామని, మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకెళ్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి కాలేజీని కాపాడుకుంటామని, ఒక్క సీటు కూడా పోకుండా చర్యలు తీసుకునే బాధ్యత తమ ప్రభుత్వానిది అని మంత్రి విద్యార్థులకు భరోసా ఇచ్చారు.

# ఇజ్రాయెల్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ దాడి

సాగుతున్నాయి. ఈ పరిణామంతో భద్రత అధికారుల హెచ్చరికలతో ఇరాన్ సుప్రీం నేత అయాతుల్లా ఖమేనీని అత్యంత సురక్షిత ప్రాంతానికి తరలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, క్షిపణి నిరోధక వ్యవస్థలతో కంచుకోటగా ఉండే ఓ ప్రాంతంలోని ఓ రహస్య బంకర్‌లోకి ఆయనను తరలించారు. ఖమేనీ ఇప్పుడు కుటుంబంతో పాటు ఈశాన్య టెహ్రాన్‌లోని బంకర్‌లో తలదాచుకుంటున్నట్లు వెల్లడైంది. ఖమేనీ ఇతర అగ్రనేతలు లక్ష్యంగా ఇజ్రాయెల్ సేనలు అర్ధరాత్రి తరువాత వారి నివాసాలపై దాడులకు దిగాయి. ఇవి రాత్రి అంతా కొనసాగాయి. ఈలోగానే అగ్రనేతలు రహస్య మార్గాల ద్వా రా బంకర్లలోకి వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపా యి. ఇరాన్ అధ్యక్షుడు నివాసం ఉండే మోనిరియో ప్రాంతంలో ఇజ్రాయెల్ దాడులు జరిగాయి. దీనితో ఇక్కడ భయానక పరిస్థితి నెలకొంది. తమ వేగు సంస్థల కీలక సమాచారంతో ఇరాన్‌కు భారీ నష్టం కల్గించేలా ఇజ్రాయెల్ దాడులకు దిగుతోంది.

ఈ క్రమంలోనే ఇరాన్‌కు చెందిన ప్రముఖ అణుశాస్త్రవేత్తలు, సైనిక ఉన్నతాధికారులు ప్రాణాలు పొయ్యాయి. మరో వైపు తమ ఆపరేషన్ రైజింగ్‌లో భాగంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులలో పౌర నివాసిత ప్రాంతాలు కూడా ధ్వంసం అయ్యాయి. టెహ్రాన్ ఇతర ప్రధాన నగరాలు ఇప్పుడు శిథిలావస్థలో ఉన్న పలు భవనాలతో ఉంది. ఇజ్రాయెల్ దాడులలో ఇప్పటికే ఇరాన్ సైనిక దళాల పర్యవేక్షకుడు మహమ్మద్ బాఘేరి, రెవల్యూషనరీ గార్డ్ అధిపతి మేజర్ జనరల్ హుస్సెన్ ఫలామీ, ఇంటలిజెన్స్ చీఫ్ కూడా బలి అయ్యారు. ఇజ్రాయెల్ తమ దాడుల తొలిదశలోనే ఖమేనీని అంతమొందించాలని నిర్ణయించింది. దీనికి ట్రంప్ అంగీకరించలేదు. అణు కార్యక్రమాల నిలిపివేతకు ఇరాన్‌కు ఓసారి చివరి అవకాశం ఇవ్వాలని అత్యంత పకడ్బందీగా ఖమేనీ నివాసం పరిసరాల్లో దాడులు సాగించారు.

అయితే ఈ దాడులకు ముందే ఖమేనీ తమ పరివారంతో రహస్య కందకానికి తరలివెళ్లినట్లు తెలిసింది. కాగా ఇరాన్ సోమవారం తెల్లవారుజామున ఎదురుదాడులకు దిగింది. ఈ క్షిపణిదాడులలో ఐదుగురు చనిపోయారు. గగనతల దాడులలో తమదే ఆధిక్యత అని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ జరిపిన దాడులలో టెల్ అవీవ్‌లోని అమెరికా ఎంబసీ సమీపం లో క్షిపణి వచ్చి పడింది. ఈ ఘటనలో భవనానికి కొంత మేర పగుళ్లు ఏర్పడ్డాయి,. ఎటువంటి ప్రాణనష్టం కలుగలేదని అమెరికా రాయబారి మైక్ హాకబీ తెలిపారు. ఇరాన్ అధికారిక టీవీ స్టూడియో ధ్వంసం ఇజ్రాయెల్ క్షిపణి దాడులలో టెహ్రాన్‌లోని ఇరాన్‌కు చెందిన అధికారిక టీవీ వార్తా సంస్థ కార్యాలయం దెబ్బతింది. కార్యాలయంలోపల ప్రసారాలు సాగుతున్నప్పుడే కాంపౌండ్‌లో క్షిపణి వచ్చి పడింది. వార్తలు విశ్లేసిస్తున్న యాంకర్ సహర్ ఇమామీ లేచి బయటకు పరుగులు తీశారు. సిబ్బంది కూడా భయభ్రాంతులు చెంది, పరుగులు తీసింది. ప్రత్యక్ష ప్రసారంలో నేపథ్యంలో అల్లా హెూ అక్బర్ అంటూ నినాదాలు వినబడ్డాయి. లేడీ యాంకర్ ప్రాణభయంతో బయటకు వచ్చారు.

**అణు కట్టడికి ఇరాన్ చెల్లుచీటి?**

ఇజ్రాయెల్ భీకర దాడులకు స్పందనగా ఇరాన్ కీలక నిర్ణయం తీసుకోనుంది. ప్రపంచ స్థాయి అణు కట్టుబాట్ల ఒప్పందం నుంచి ఇరాన్ వైదొలగనుంది. ప్రపంచంలో ఏ దేశం కూడా అణుయుద్ధానికి దిగకుండా చేసేందుకు కట్టడిగా ఉండేందుకు గతంలో అణువ్యాప్తి నిరోధక ఒడంబడిక (ఎన్‌పిటి) కుదిరింది. సంబంధిత కట్టుబాట్లకు పలు దేశాలు సమ్మతి తెలిపాయి. సంతకాలు చేశాయి. అయితే తమ దేశపు అణు కేంద్రాలను టార్గెట్‌గా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు సాగించడం , తమ దేశపు అణుశాస్త్రవేత్తలు కొందరు దుర్మరణం చెందడంతో ఇక ఎన్‌పిటి కట్టుబాట్లతో తమకు అవసరం లేదని ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్‌పిటి నుంచి వైదొలిగే ముసాయిదా తీర్మానం రూపొందిస్తున్నారు. దీనిని పార్లమెంట్‌లో ఆమోదింపచేసిన తరువాత అధికారికంగా ఈ ఒడంబడిక నుంచి వైదొలుగుతారని ఇరాన్ అధికార వర్గాలు ఈ వార్తను ధృవీకరించాయి.

# పోలవరంలో మార్పులు.. తెలంగాణకు శాపాలు

ప్రాంతంలో ఎలాం టి అనుమతులు లేకుండానే ప్రాజెక్టుల విస్తరణ కు పాల్పడుతుందని మంత్రి ఉత్తమ్ ఆరోపించా రు. గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తో పా టు సాంకేతిక సలహా మండలి సూచనలకు వ్య తిరేకంగా ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖా నుంచి 2005 అక్టోబరు 25 న అనుమతి లభించిన విషయాన్ని ఆయన తన లేఖలో గుర్తుచేశారు. కాలక్రమంలో ఎపి ప్రభుత్వం ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ మార్పులకు శ్రీకారం చుట్టిందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఇదే విషయమై 2011 ఫిబ్రవరి 8 న కేంద్రం పనులను నిలిపి వేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఎపి చర్యలపై తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ పనులు కొనసాగుతుండడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికి ప్రాథమికంగా ఆమోదించిన భాగాలకు మాత్రమే నిధులు రీఎంబర్స్‌మెంట్ కొనసాగుతుందని, అయినప్పటికీ ఎపి ప్రభుత్వం నిబంధనల ఉల్లంఘనకు పాల్పడి భారీ మార్పుల చేసిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.

ప్రాజెక్టు విస్తరణ పై 2022 సెప్టెంబర్ 6వ తేదీన అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సాంకేతిక నివేదికలు అవసరం అవుతాయని పేర్కొన్న విషయాన్ని మంత్రి ఆ లేఖలో ప్రస్తావించారు. పైగా పర్యావరణ అనుమతులు కూడా అవసరం ఉందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన లేఖలో ఉటంకించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం మొదట ఆమోదించిన ప్రమాణాల ఉల్లంఘనకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎపిప్రభుత్వం ఉల్లంఘనలకు పాల్పడడమే కాకుండా కుడి కాలువ హెడ్ స్లూయిస్ నుంచి 20 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యం నుంచి 40 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యానికి పెంచుతూ డిజైన్ లో మార్పులు చేసిందన్నారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ(ఇ.ఏ.సి) పరిగణనలోకి తీసుకోవద్దని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు. తమ అభ్యంతరాలను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని, ఎపి ప్రతిపాదనలను ఇ.ఏ.సి సమావేశంలో తిరస్కరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ లేఖలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సివిల్ దుస్తుల్లో వస్తే అధికారిక విధులుగా భావించలేం:సుప్రీం కోర్టు

చేశారన్న అభియోగాలను పునరుద్ధరిస్తూ జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్ 29 వ తేదీన తీర్పు చెప్పింది. దీనిని తాజాగా సుప్రీం కోర్టు%ొ% వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. కేసు పూర్వాపరాలు%ొ%. 2015 జూన్ 16 వ తేదీన సాయంత్రం 6.30 గంటల సమయం లో అమృత్‌సర్ లోని వర్కాబటాలో రోడ్డులోఐ20 కారులో వెళ్తున్న వ్యక్తిని బొలెరో , ఇన్నోవా, వర్నా కార్లలో వచ్చిన 9 మంది పోలీసులు చుట్టుముట్టారు. సివిల్ దుస్తుల్లో వచ్చిన వారు.. తుపాకులతో దగ్గరి నుంచి కారులో ఉన్న ముఖ్జీత్ సింగ్‌పై కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల సంఘటనను ప్రత్యక్షంగా చూసిన ఇద్దరు వ్యక్తులు అప్రమత్తం చేయడంతో స్థానికులు గుమికూడారు. ఈలోగా డీసీపీ పరంపాల్ సింగ్ అక్కడికి వచ్చారు. భారీగా పోలీసులను మోహరించారు. నంబరు ప్లేట్లను తొలగింపజేశారు. ఈ ఘటనపై నకిలీ ఎన్‌కౌంటర్ కేసు నమోదైంది. ఈ కేసును రద్దు చేసేందుకు పంజాబ్, హర్యానా హైకోర్టు 2019 మే 20 వ తేదీన నిరాకరించింది. దీంతో పోలీసులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో డిసిపితోపాటు పోలీసుల ప్రాసిక్యూషన్‌కు ముందస్తు అనుమతీ అక్కరలేదని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# నోటి క్యాన్సర్ హెచ్చరికలు

ప్రపంచవ్యాప్తంగా నోటి క్యాన్సర్ కేసుల సంఖ్య పెరుగుతున్నది. నోరు, పెదవులు, నాలుక, గొంతు భాగాల్లో నోటి క్యాన్సర్ ప్రభావం చూపుతుంది. ఏటా వేలాది మంది ఉసురు తీస్తున్నది. తొలి దశలో వ్యాధిని గుర్తించడమే చికిత్సకు, రోగి త్వరగా కోలుకోవడానికి కీలకంగా నిలుస్తుంది. లక్షణాలు గుర్తించకపోతే క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యమైపోతుంది. కాబట్టి, నోటి క్యాన్సర్ ముప్పు తగ్గించుకోవడానికి కొన్ని హెచ్చరికలు కనిపిస్తాయి. వాటినినిర్లక్ష్యం చేయకూడదు.

**నోట్లో పుండ్లు..** నోట్లో ఏర్పడిన పుండ్లు రెండు వారాల్లోగా తగ్గకపోతే అనుమానించాల్సిందే. అయితే, కొన్నిసార్లు పుండ్లు త్వరగా తగ్గిపోయినప్పటికీ, క్యాన్సర్ మాత్రం అలాగే ఉండిపోతుంది. ఈ పుండ్లు పెదవులు, చిగుళ్లు, బుగ్గల లోపలి భాగంలో కనిపిస్తాయి. వీటినుంచి రక్తం కారొచ్చు. లేదంటే ఇబ్బందికరంగా అనిపించవచ్చు. దంత వైద్యుణ్ని కలిసి పరీక్ష చేయించుకోవడం వ్యాధిని తొలిదశలో గుర్తించడానికి వీలు కనిపిస్తుంది.

**మొద్దుబారడం, నొప్పి..** నోట్లో ఎడతెగకుండా నొప్పి, మొద్దుబారినట్టు ఉండటం, నోరు, గొంతు, పెదవుల భాగాల్లో మంటగా అనిపించడం నోటి క్యాన్సర్‌కు సంకేతం కావొచ్చు. వీటిని సాధారణంగా దంత సమస్యలుగానో, నరాల సమస్యలుగానో పొరబడుతుంటారు.

**మింగడంలో ఇబ్బంది..** మింగడం, నమలడం, నాలుక, దవడ కదపడంలో ఇబ్బందిగా ఉంటే తేలిగ్గా తీసుకోకూడదు. ఇది నోటి క్యాన్సర్ తొలిదశ సంకేతం కావొచ్చు. గొంతులో గడ్డలా అనిపిస్తుంది. దీంతో ఆహారం లోపలికి వెళ్లడం ఇబ్బందిగా ఉంటుంది. యాసిడ్ రిఫ్లక్స్, ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల కూడా ఇలా జరుగుతుంది. కానీ, ఎక్కువ రోజులు సమస్య కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదు.

**నోటి దుర్వాసన...** నోటి దుర్వాసనను చాలామంది మామూలు విషయంగా భావిస్తారు. అయితే, ఇది ఎక్కువ కాలంపాటు కొనసాగితే జాగ్రత్త వహించాలి. నోటి దుర్వాసన నోటి క్యాన్సర్‌కు తొలిదశ సంకేతం కూడా అవ్వొచ్చు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 17 జూన్ 2025

# నిర్లక్ష్యం చేస్తే.. వెన్నుపోటే



**వెన్నునొప్పి.. ఆధునిక జీవనశైలితో అవినాభావ సంబంధం కలిగి ఉన్నది. ఈ నొప్పి.. ఒకచోట తీరికగా కూర్చోనివ్వదు. నిమ్మళంగా నిలబడనివ్వదు కూడా. ప్రశాంతంగా పడుకోనివ్వదు. వెన్నులో వణుకు పుట్టిస్తుంది. దానిని ఢీకొట్టే ప్రయత్నం చేయకుండా భయపడితే మాత్రం వెన్నుకు పోటు తప్పదు. సున్నితమైన.. బాధాకరమైన వెన్నునొప్పి ఎందుకొస్తుంది? లక్షణాలేంటి? చికిత్స ఏంటి? తెలుసుకుందాం. వెన్నునొప్పి అనగానే ఏం చేస్తాం? సమయం లేకనో.. సమస్య చిన్నదేగా అనే ఉద్దేశంతోనో వెన్నునొప్పి సమస్యను సీరియస్‌గా తీసుకోం. ఉపశమనం కోసం పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్, పెయిన్ రిలీవింగ్ ఆయింట్‌మెంట్స్ వాడుతుంటాం. కానీ కొందరిని ఇది దీర్ఘకాలికంగా వేధిస్తుంటుంది. అలర్ట్‌గా ఉంటే దీనికి శాశ్వత పరిష్కారం చూపించవచ్చు.**

### ఎందుకు వస్తుంది?

ఉరుకులు పరుగులతో సాగే ఆధునిక జీవితంలో చాలామందికి వెన్నునొప్పి సమస్య ఎదురవుతున్నది. వీపు దిగువ భాగంలో కండరాలు విపరీతంగా అలసిపోవడంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. వీపు కింది భాగంలో ఉండే అనేక కండరాలు.. లిగమెంట్స్ వెన్నుపూసలకు అతుక్కొని ఉంటాయి. ఇవి మొత్తం వెన్నుని వీపు మధ్యలో నిలబెడుతాయి. కూర్చున్నప్పుడు.. నిలబడ్డప్పుడు.. పనిలో ఉన్నప్పుడు ఆ కండరాలు విపరీతంగా సాగుతాయి.

### అస్థిరతే కారణమా?

కొంతమందిలో స్థిరపడిన అలవాట్ల కారణంగా చిన్న వయసు నుంచే ఈ కండరాల పైన నిరంతరం ఒత్తిడి కలుగుతుంది. శ్రమతో కూడిన పనిచేయడం వల్ల సాగిన కండరాలు బాగా అలసిపోతాయి. బలహీనపడతాయి కూడా. దీనివల్ల వెన్ను సరైన ప్రదేశంలో నిలిపి ఉండలేదు. ఇక వెన్ను కొంత అస్థిరపడి నొప్పి మొదలవుతుంది. వెన్ను అస్థిరత వల్ల నాడులపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి వీపు నుంచి వివిధ శరీర భాగాలకు నొప్పి వ్యాపిస్తుంది. వయసు పెరుగుతున్నాకొద్దీ వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్‌లోని కార్టిలేజ్ పలుచబడుతుంది. ఫలితంగా బలహీనంగా.. పెళుసుగా మారి వెన్ను నుంచి బయటకు వచ్చే నాడులకు ఒత్తిడి ఎక్కువై వెన్ను నొప్పి వస్తుంది.

### ఎలా వ్యాపిస్తుంది?

వీపు కింది భాగం నుంచి ప్రారంభమైన నొప్పి తొడమీదుగా శరీరమంతటా వ్యాపిస్తుంది. దీనిని సయాటిక అంటారు. శరీరంలో పొడవైన నాడీ అయిన ఈ సయాటిక ఏ కొద్దిమాత్రం దెబ్బతిన్నా ఆ నొప్పి అన్ని శరీర భాగాల్లోనూ ఉంటుంది. కొందరిలో ఇది తీవ్రమైందిగా మారి రోజువారీ కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తుంది. ప్రధానంగా వెన్నులోని లోయర్ లంబార్.. లంబోసాక్రల్ నాడులు.. వీపు దిగువన వెన్ను నాళం ఇరుకుగా మారుతాయి. వెన్నుపూసల మధ్య పలుచని పరుపులా ఉండే డిస్క్‌లో పగుళ్లు వస్తాయి. వెన్నుపూస తన ముందున్న దానిపైకి దూరి వీపు-పిరుదుల ప్రాంతంలోని కండరాలు ఒక్కసారి విపరీతంగా చలిస్తాయి.

### ఎలా నిర్ధారిస్తారు?

వెన్నునొప్పితో బాధపడుతున్న వ్యక్తులు చెప్పిన లక్షణాలు, ఫిజికల్ ఎగ్జామినేషన్ తోపాటుగా మరికొన్ని పరీక్షలు జరిపించటం ద్వారా వెన్ను నొప్పిని నిర్ధారిస్తాం. వ్యాధిగ్రస్థులతో మాట్లాడటం ద్వారా నొప్పి ఎప్పుడు.. ఏవిధంగా ప్రారంభమయ్యింది? దేనివల్ల ప్రేరేపితం అయ్యింది? అని గుర్తింవచ్చు. ఇందుకోసం సాధారణ పెథాలాజికల్ పరీక్షలు చేస్తారు. అంటే రక్తం, మూత్రం పరీక్షలతోపాటు ఎక్స్‌రే, ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ చేస్తారు.

### చికిత్స ఏంటి?

నొప్పి తీవ్రత, వ్యాధిగ్రస్థుల ఆరోగ్య చరిత్ర ఆధారంగా చికిత్స నిర్ణయిస్తారు. చాలామందిలో అయిదారు వారాలు మందులు వాడటం.. వ్యాయామం ఇతర సూచనలను పాటించటం వల్ల వెన్నునొప్పి తగ్గుతుంది. అయితే కొంత మందిలో మాత్రం ఉపశమనం లభించదు. అటువంటి వారికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఆరు నుంచి పన్నెండు వారాల తరువాత కూడా నొప్పి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే శస్త్రచికిత్స అవసరమవుతుంది. లామినెక్టమీ, మైక్రోడిసెక్టమీ శస్త్ర చికిత్సలు నొప్పినుంచి ఉపశమనం కలిగిస్తాయి.

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

- ఒకసారి వెన్ను నొప్పి వచ్చి చికిత్స తీసుకుని కోలుకున్న తరువాత కూర్చోవటం, పడుకోవటం, వంగి వస్తువులు అందుకోవటం, బరువులు ఎత్తటానికి సంబంధించి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వెన్నునొప్పి రాక ముందటిలా ప్రవర్తించటం వల్ల మళ్లీ నొప్పి రావటానికే కాకుండా వెన్నుకండరాలకు, వెన్నుకు తీవ్రమైన నష్టం కలిగించే ప్రమాదం ఉంటుంది.
- వీపు ప్రాంతానికి విశ్రాంతిని ఇవ్వటం ద్వారా వెన్నునొప్పి నుంచి కొంత ఉపశమనం కలిగించవచ్చని ఇదివరలో పడుకొని ఉండాల్సిందిగా డాక్టర్లు సూచించే వారు.
- కానీ ఇప్పుడు ఒకటి రెండు రోజులకు మించి అలా పడుకుని విశ్రాంతి తీసుకోవటాన్ని ఎవరూ సిఫార్సు చేయడం లేదు కాబట్టి దీని గురించి ఆలోచించాలి.

### లక్షణాలు

- మెడ కింది భాగం నుంచి వెన్నుచివరన ఉండే టెయిల్ బోన్ దాకా వెన్ను వెంట బిగుసుకుపోవడం వల్ల భరించలేని నొప్పి వస్తుంది.
- మెడలో.. వీపు పైభాగంలో.. వీపు కింది భాగంలో చాలా నొప్పిగా ఉంటుంది. ఏదైనా బరువు ఎత్తినపుడు శ్రమతో కూడిన పనులు చేసినపుడు నొప్పి మరింత ఎక్కువవుతుంది.
- ఎక్కువ సేపు కూర్చున్నా.. నిలబడ్డా వీపు మధ్య
- కింది భాగాల్లో నొప్పి కలుగుతుంది.
- నొప్పి వీపు కింది భాగం నుంచి పిరుదులు, తొడలు, పిక్కలు, వేళ్ల వరకూ వ్యాపించి ఉంటుంది.
- నిలబడినపుడు వీపు కింది భాగంలో విపరీతమైన నొప్పి కలిగి కండరాలు గట్టిగా కదులుతాయి.
- రాత్రిళ్లు వచ్చే వెన్ను నొప్పిలో పైకి కనిపించే లక్షణాలు రోజంతా ఉండే వెన్నునొప్పిలాగానే కనిపించినా కారణం మాత్రం భిన్నమైంది. వెన్నులో కురుపు ఏర్పడటానికి ఇది సూచిక కావచ్చు.
- ఈ గడ్డ చిన్నదిగా ఉండి వెన్ను నుంచి ప్రారంభమయ్యే నాడులను ప్రేరేపిస్తుంది.
- వెన్ను పూసలలో దేనికైనా ఇన్ఫెక్షన్ సోకటం వల్ల కూడా రాత్రుళ్లలో తీవ్ర నొప్పి ఏర్పడుతుంది.




### ఈ నొప్పితో వేరే సమస్యలు

-చేతులు, కాళ్లు, గజ్జల్లో తిమ్మిర్లు ఏర్పడుతాయి. పొడిచినట్లు అనిపిస్తుంది.

-నడుము దగ్గరనుంచి ముందుకు వంగినప్పుడు, దగ్గినపుడు నొప్పి ఎక్కువ అవుతుంటుంది. దీనిని హెర్నియేటెడ్ డిస్క్ అంటారు.

-జ్వరం, మూత్ర విసర్జన సమయంలో మంట ఉండి తరచూ మూత్రానికి వెళ్ల వలసి వస్తుంది. ఇన్ఫెక్షన్ వల్ల ఇలా జరుగుతుంది.

-వెన్ను నొప్పి కాలు వెనుకభాగం మీదుగా కిందికి వ్యాపిస్తుంది. దీనిని సయాటికాగా గుర్తించాలి.



# సైనసైటిస్‌కు స్వస్తి

**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

లక్షణాలు : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మెయిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. అక్యూట్ సైనసైటిస్
2. సబ్ అక్యూట్ సైనసైటిస్
3. క్రానిక్ సైనసైటిస్

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.

వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

కారణమేంటి?

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

చికిత్స:

అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

-ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.


-తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.

-శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.

-శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.

-ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.

-టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



నేటి సత్యం
RNI : TGTEL/25/A1015
మంగళవారం 17 జూన్ 2025

# మున్సిపల్ కార్మికుల మురికి జీవితం తోక బ్రతుకులు

**నేటి సత్యం. శేర్లింగంపల్లి. జూన్ 15** నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రం ఎన్నో పోరాటాలతో ఎన్నో ఆరాటాలతో బలిదానాలతో త్యాగాలు అన్ని కులాలు మతాలు రాజకీయ పార్టీలు ఏకతాటిపై నడిచితేనే తెలంగాణ రాష్ట్రం సహకారం జరిగింది 2014 జూన్ 2వ తేదీన సిద్ధించింది ఆనాడు తెలంగాణలో ఉన్న పసిపిల్ల మొదలుకొని పండు మూసలోళ్ల వరకు ఈ బాటలో నడిచారు ప్రతి ఒక్కరి పాత్ర వర్ణ అతితం వచ్చినా తెలంగాణ 10 సంవత్సరాలు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ముద్ర వేసుకున్నారు ఈ పది సంవత్సరాల కాలంలో కొన్ని పనులు కొంతమేరకు చేశారు అది ఆయన ఏది అనుకుంటే అది చేశారు కొన్ని ఇచ్చిన వాగ్దానాలు పక్కన పెట్టి అప్పులు తెచ్చి చంద్రశేఖర రావు గారు చేయాలనుకున్నా పనులు కొన్ని మాత్రం చేసి చూపించాడు తెలంగాణలో ఉన్న అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తాను అవుట్సోర్సింగ్ అనే పదానికి కెసిఆర్ వ్యతిరేకము అని చెప్పినా చంద్రశేఖర రావు గారు కుక్కకు బొక్క వేసిన విధంగా చాలీచాలని జీతంతో సతమతమవుతున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న వారిని గాలికి వదిలేసి కెసిఆర్ గారు 2023 ఎలక్షన్లో 39 సీట్లతో ప్రతిపక్షంలో నిలిచారు 64 సీట్ల గెలుపుతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు నేటి నుండి నాటి వరకు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న వారి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడిన సందర్భాలు లేవు ఆర్టీసీ కార్మికులు మున్సిపల్ కార్మికులు విద్యుత్ కార్మికులు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వ్యవస్థలలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు ఆనాడు లాఠీ దెబ్బ తిన్నవాళ్లే ముందు వరుసలో నిలబడిన వాళ్లే కానీ ఆరోజు తెచ్చుకున్న తెలంగాణలో ఏ ఒక్కరికి పర్మినెంట్ కాలే ఔట్సోర్సు విధానం పోలే బతుకులు మారలే బాధలు తీరలే తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయని కళ్ళల్లో ఒత్తులేసుకుని చూసిన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల జీవితాల్లో కారం కొట్టారు పాలకులు

**పని ఎక్కువ ఫలితం తక్కువ**

ఒక్క మున్సిపల్ కార్మికులను తీసుకుంటే తెల్లవారుజామున ఇండ్ల నుండి బయలుదేరి ఈ నగరమంతా నిద్రపోతున్న సమయంలో మున్సిపల్ కార్మికులు రోడ్లమీదకు వచ్చి రోడ్లను శుభ్రం చేస్తున్నారు అవుట్సోర్సింగ్ విధానంలో వారిని పెర్మనెంట్ చేస్తారని వాగ్దానం చేసిన కేసీఆర్ గారు వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక అధికారాన్ని కోల్పోయారు మున్సిపల్ కార్మికులు చాలీచాలని జీతంతో జీవితాలను కొనసాగిస్తూ ఏ పాలకులు వచ్చిన మా జీవితాలు మా బ్రతుకులు బాగుపడే రోజులు రాలేదని నిరాశ నిస్పృహలో ఉన్న కార్మికులను కదిలిస్తే కంటి నిండా శోకం వచ్చే జీతంతో ఇల్లు గడవక పిల్లలను చదివించుకోలేక ఆ రోజు సచ్చే బ్రతుకుతున్నామని ఆవేదనకు గురి అవుతున్న కార్మికులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు

**ఏ ప్రభుత్వ కార్యక్రమాలు ఎక్కడ జరిగిన అక్కడ శుభ్రం చేసేది**



మున్సిపల్ కార్మికులు

శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికుల బ్రతుకులు మాత్రం శుభ్రం లేకుండా పోయినాయి ఏ ప్రభుత్వ కార్యక్రమం జరిగిన ఓటీల పేరుతో పనిచేస్తున్న ప్రభుత్వాలు అధికారాలు మాత్రం వీరి జీవితాల్లో వెలుగు నింపడం లేదు ఏ సౌకర్యాలు కల్పించకుండా వీరిని మాత్రం వ్యక్తి చాకీరు చేస్తున్న ప్రభుత్వాలు మాత్రం 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఈ దోపిడీ జరుగుతూనే ఉంది డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేసిన ప్రభుత్వాలు పర్మనెంట్ చేస్తామని మోసం చేసిన ప్రభుత్వాలు మాత్రం గద్దెనెక్కి పరిపాలిస్తున్నారు ఒక్కసారి వారి జీవన విధానం వారి పరిస్థితిలను అర్థం చేసుకునే పాలకులు ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు వచ్చిన ప్రతి పాలకులు ప్రభుత్వంలో డబ్బులు లేవు అని చెప్పే కాలాన్ని దాటివేస్తూ అధికారం ఉన్నన్ని రోజులు వారికి ఇష్టం వచ్చినట్టుగా పరిపాలన సాగిస్తూ అవసరం అనవసరం అనుకున్న వాటికి లక్షల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి తమ కాలాన్ని గడుపుకుంటున్నారు కానీ లక్షల మంది కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న వారి జీవితాలను మాత్రం ఏ పాలకులు పట్టించుకోవడంలేదని కార్మికులు కార్మిక లోకం ఆవేదనతో ఉంది సరియైన పనికి సరియైన వేతనం ఇవ్వకుండా వారికి సౌకర్యాలను కల్పించకుండా వారి జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వాలు మాత్రం ఈరోజు మనం చూస్తున్నాం ఐఏఎస్ లకు ఐపీఎస్ లకు సామంతులకు అధికారులకు పాలకులకు ప్రతి ఒక్కరికి శుభ్రం చేస్తున్నాం మున్సిపల్ కార్మికుల జీవితాలు మాత్రం శుభ్రంగా లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**కరోనా కష్టకాలంలో**

ప్రపంచమంతా కరోనాతో సతమతమవుతూ ఒక్కరు ఇంటి నుండి బయటికి వెళ్ళని సమయంలో అవుట్సోర్సింగ్ విధానంలో ఉండి మున్సిపల్ కార్మికులు పోలీసులతో డాక్టర్లతో సమానంగా వీధుల నిర్వహించారు కరోనా వచ్చిన వారికి సేవలందించారు అయినా మున్సిపల్ కార్మికుల శ్రమను ఎవరు గుర్తించడం లేదు. ఏండ్ల తరబడి మున్సిపల్ కార్మికులు అవుట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న వారిని ఏ పాలకులు పట్టించుకున్న పరిస్థితులు లేవని కార్మిక లోకము ఆవేదనతో ఉంది పర్మనెంట్ కార్మికులతో సమానం గా వారి కంటే ఎక్కువగా పని పనిచేస్తున్నప్పటికీ వారికి సౌకర్యాలు లేవు వీరి జీవితాలను కాంట్రాక్టు ఏజెన్సీలకు అప్పజెప్పి ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయి కాంట్రాక్టర్లకు ఏజెన్సీలకు ప్రభుత్వాలు సహకరిస్తూ వారిని పెంచి పోషిస్తున్నాయి మున్సిపల్ కార్మికులకు ఇచ్చే కిట్టు లాంటి వాటిని నాణ్యత లేకుండా కాంట్రాక్టర్లు ఏజెన్సీలో సకాలంలో వాటిని ఇవ్వకుండా ఇచ్చిన వాటిని నాణ్యత లోపంతో ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు ఏజెన్సీలు కాంట్రాక్టర్లు కార్మికులను మోసం చేస్తూ వాళ్లు మాత్రం దండుకుంటున్నారు తెలంగాణ రాష్ట్రంలో 8 కార్పొరేషన్లు ఉన్నప్పటికీ మునిసిపాలిటీలు ఉన్నప్పటికీ ఇందులో పనిచేస్తున్న ఏ ఒక్కరిని కూడా పర్మినెంట్ చేయకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా మున్సిపల్ కార్మికులందరినీ ఎట్టి చాకిరికి గురి చేస్తున్నారు ఏ తెలంగాణ వెట్టి చాకిరు విముక్తి కోసం పోరాటం చేసిందో ఆ వెట్టిచాకీరు ఈరోజు కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడి నుండి వెట్టిచాకీరు చేయిస్తుంది

**కార్మికులు అంటున్న మాట తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయని కళ్ళల్లో ఒత్తులు వేసుకొని కలలుగన్నాం**

కలలు కన్నా మా బ్రతుకులు కళ్ళల్లో కారం కొట్టారు ఆశలతో ఎదురుచూసిన ఆ జీవితాలు ఆడి ఆశలు అయ్యాయి అంటున్న కార్మికులు చావలేక ఇటు బ్రతకలేక రోడ్లను శుభ్రం చేస్తున్న సమయంలో ప్రమాదాలతో చనిపోతున్న కార్మికుల వారికి సరియైన ఎక్స్గ్రేషియా ఈయకుండా ఇస్తామని మాట ఇచ్చి ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయి మా కలలు కలలుగానే మిగిలిపోతున్నాయి మా ఆశలు ఆవిరైపోతున్నాయి మా బ్రతుకులు బాగుపడే రోజులు మేము చూడము అని నిరాశ నిస్పృహాలకి మమ్మల్ని పాలకులు నెట్టి వేస్తున్నారు వెట్టి చాకీరు చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు మమ్మల్ని గుర్తించి మమ్ములను పర్మినెంట్ చేసి డబల్ బెడ్రూంలో అందజేసి పెర్మనెంట్ అయ్యే వరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మేము డిమాండ్లు పెట్టాం ప్రభుత్వానికి ఆ ప్రభుత్వం నుండి మాకు ఎలాంటి వాగ్దానాలు రాలేదు మమ్ములను పట్టించుకోలేదు

**మున్సిపల్ కార్మికులంతా ఎస్సీ ఎస్టీ కులానికి సంబంధించిన వాళ్ళు**

మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులు 100కు 90% ఎస్సీ ఎస్టీ కులానికి సంబంధించిన వాళ్ళు మాత్రమే ఉన్నారు. అందుకే ఈ ప్రభుత్వాలు ఈ కార్మికులను చేరదీయడం లేదా పట్టించుకోవడం లేదా వాళ్ళు అదే వారి వృత్తి అనే విధంగా ఈ ప్రభుత్వాలు పాలకులు చూస్తున్నారా అనే విషయం కార్మికులను వేధిస్తుందని కూడా చెప్పవచ్చు

# కొల్లాపూర్ లో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ...పుట్ పాత్ ల ఆక్రమణ

**కొల్లాపూర్, జూన్ 16(నేటి సత్యం ప్రతినిధి)**కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము అందులో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిథ్యం వహిస్తున్న కొల్లాపూర్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం గా మారి డ్రైనేజీలు నిండి రోడ్లపై మురి కి నీరు పారుతూ ప్రజలు అనారోగ్యాల ఫాలు అవుతున్నా వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు ఏమాత్రం పట్టించు కోవడం లేదు. అసలే వర్షాకాలం అందులో వర్షపు నీరు,మురికి నీరు గుంతల్లో నిలబడి దోమలకు ఆవాసమై దానివలన ప్రజలు అనారోగ్యాల ఫాలో అవుతున్నా కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు ఏ మాత్రం పట్టించు కోవడం లేదు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము లో ప్రధాన రహదారులను 100 అడుగుల రోడ్డు గా మార్చేందుకు గతం లో నిధులు మంజూరు గాక అప్పట్లో బిఆర్ఎస్ ప్రభుత్వం లో కొల్లాపూర్ శాసనసభ్యులుగా , రాష్ట్ర మంత్రిగా జూపల్లి కృష్ణారావు ఉన్నప్పుడు కొల్లాపూర్ పట్టణం లోని ప్రధాన రహదారులను 100 అడుగుల విశాలము తో నిర్మించడానికి శ్రీకారం చుట్టారు. కాగా కొల్లాపూర్ పట్టణం లోని ప్రధాన రహదారులను 100 అడుగుల రోడ్డు గా చేస్తే రోడ్డును అనుసరించుకునీ వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న వ్యాపారులు తమ దుకాణాలు తొలగింపబడి తమ జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళనలు, విన్నపాలు చేయడం తో అప్పట్లో కొల్లాపూర్ పట్టణం లోని రోడ్ల ను 80 అడుగులకు కుదించి రోడ్లను విశాలము చేశారు.

అయితే రోడ్డు పక్కన పుట్ పాత్ ను నిర్మించినా, దాని పక్కన డ్రైనేజీని నిర్మించినా రోడ్డు పక్కన ఉన్న వ్యాపారులు ఆ డ్రైనేజీ కాలువ లను మూసివేసి , పుట్ పాత్ లను కూడా ఆక్రమించుకొని దుకాణాల ముందు వాహనాల పార్కింగ్కు స్థలాలు ఏర్పాటు చేయకుండా వ్యాపారాలు కొనసాగిస్తూ వస్తున్నారు.

దీనితో కొల్లాపూర్ పట్టణం లోని మురికి నీరు, వర్షపు నీరు డ్రైనేజీలలో వెళ్లడానికి దారులు మూసుకో పోవడం తో డ్రైనేజీలలో ఎక్కడికక్కడ మురికి నీరు నిండి డ్రైనేజీల వెలపల నుండి రోడ్లపై పారుతూ రోడ్లన్నీ మురికి కూపాలుగా మారుతున్నాయని, డ్రైనేజీలలో మురికి నీరు నిండుకొని ఉండడం మూలం గా దోమలు పెరిగి,



కొల్లాపూర్ పట్టణం లో పుట్ పాత్ ల ఆక్రమణ.....

అలాగే మురికి నీటిలో డ్రైనేజీలలో విష ప్రాణులు పెరిగి ఆవాసాలు ఏర్పరచుకొని అప్పుడప్పుడు బైటికి వస్తుండడం తో తాము అనేక ఇబ్బందులను ఇక్కట్లను ఒక్కొక్కసారి ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొంటున్నామని కొల్లాపూర్ పట్టణవాసులు తమ బాధలను వ్యక్తం చేస్తున్నారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో ప్రధాన రహదారులను కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి విశాలము చేసినా రోడ్ల పక్కన ఉన్న దుకాణాదారులు తమ దుకాణాల కు వచ్చే వినియోగదారుల సౌకర్యార్థం దుకాణాల ముందు వినియోగదారుడి వాహనము పార్కింగ్ చేసుకునేందుకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయకుండా, డ్రైనేజీలను మూసివేసి ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటున్నా సంబంధిత శాఖల అధికారులు, దొరుకుగా ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

ఏండ్ల తరబడి దుకాణా దారులు మూసివేసిన డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసనలు వెదజల్లుతున్న డ్రైనేజీలు



కొల్లాపూర్ లో డ్రైనేజీలు నిండిన దృశ్యం... కొల్లాపూర్ లో రోడ్లపై పారుతున్న మురికి నీటి దృశ్యం.....

నిండి మురికి నీరు రోడ్లపై పారుతున్నా కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తో కొల్లాపూర్ పట్టణ ప్రజలు డ్రైనేజీల మూలము గా వెలువడుతున్న దుర్వాసనలు విషవాయువుల మూలము గా అనేక రోగాల బారిన పడుతున్నారు.


అధికారులు ఇప్పటికైనా తగిన చర్యలు తీసు కొని డ్రైనేజీలలో నిండిన చెత్తాచెదారాన్ని తొలగిస్తూ డ్రైనేజీలు నిండి మురికి నీరు రోడ్లపై పారుతున్న దానిని నిరోధించాలని కొల్లాపూర్ పట్టణ ప్రజలు కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులకు విజ్ఞప్తి చేస్తూన్నారు.

తాము పడుతున్న బాధలను ఇక్కట్లను కొల్లాపూర్ శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు క్షేత్రస్థాయి లో పరిశీలించి డ్రైనేజీలలో పేరుకు పోయిన చెత్తాచెదారం ను తొలగించి డ్రైనేజీలలో నీరు నిండి రోడ్లపై పారకుండా సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకుని తమకు మేలు చేయాలని కొల్లాపూర్ పట్టణ ప్రజలు మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొండాపూర్ డివిజన్ లో బీసీ మహిళల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

**-పాల్గొన్న..బేరి రామచందర్ యాదవ్, బండారి రమేష్ యాదవ్**

**శేరిలింగంపల్లి, ( నేటి సత్యం ప్రతినిధి):** బీసీ కులాల, బీసీ సంఘాల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంఘాల నిర్మాణంలో భాగంగా కొండాపూర్ డివిజన్ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలుగా బి.విజయలక్ష్మి కి త్వరలో నియామక పత్రం అందుకోనున్నారు. అన్ని డివిజన్ ల నుండి గ్రామం బస్తి, కాలనీలో గల్లీ గల్లీకి బీసీ సంఘాలు ఏర్పాటు చేసే క్రమంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కొండాపూర్ డివిజన్ మహిళా సంక్షేమ సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసారు. కొండాపూర్ డివిజన్ మహిళా సంఘం అధ్యక్షురాలుగా బి.విజయ లక్ష్మిని నియమించాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. పూర్తిస్థాయి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శేరిలింగంపల్లి తదుపరి



సమావేశంలో మహిళాలు సమావేశానికి ఆహ్వానించి పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. మహిళలందరు ముందుకొచ్చి మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకోవడం శుభసూచకం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యనాయకులు మాట్లాడుతూ..మహిళలు అందరు ఏకం కావాలి అని, ఏకమైతేనే సమస్యలు దూరం అవుతాయి. 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని, ఐక్య వేదిక ఆధ్వర్యంలో బీసీల ఐక్యమత్యంతో రాజ్యాధికారం సాధించుకుందాం అని అన్నారు. అనంతరం త్వరలో అధ్యక్షురాలుగా నియామకం అందుకోబోతున్న విజయలక్ష్మి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.సి.ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, సాయులు యాదవ్, శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ, బిసి సంఘం ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు ముదిరాజ్, మహిళా సంఘం కోఆర్డినేటర్ లలిత రాణి, సంగమ్మ, మంగు బాయి, ఆసియా బేగం, డి.అంజలి, దివ్య, ఫంగవటర్, మౌనిక, పద్మ, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణి...



**కొల్లాపూర్, జూన్ 16. (నేటి సత్యం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితం గా పాఠ్య పుస్తకాలను అందిస్తున్న ప్రభుత్వ పథకం లో భాగము గా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పెద్ద కొత్తపల్లి మండలం లోని జొన్నల బొగుడ గ్రామ పాఠశాలకు వచ్చిన పాఠ్యపుస్తకాలను సోమవారం రోజు ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు. ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన గ్రామ మాజీ ఎంపీటీసీ బధ్యానాయక్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ విద్య ను అందుబాటు లోకి తేవడానికి, విద్యలో సమానత్వాన్ని పెంపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందించడం ఎంతో మంచి కార్యక్రమమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ ఆర్. బధ్య నాయక్ మరియు జొన్నలబోగుడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రాములు నాయక్ మ పాఠశాల ఉపాధ్యాయులు , జొన్నలబోగుడ గ్రామ నాయకులు లక్ష్మన్, గోపాల్ నాయక్,వెంకటస్వామి,చంద్రయ్య, దేవేందర్, బాలు,రాంలాల్, బాలనర్సింహా,ఈశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ నిస్పృహాలకు లోను కాకుండా వ్యాపారాలు చేసుకుని అభివృద్ధి చెందాలి..




**కొల్లాపూర్, జూన్ 16,( నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)** యువత నిరాశ నిస్పృహలకు లోను కాకుండా తమకు ఉన్న విద్యతో తమకు ఉన్న ఆర్థిక వనరులతో అవకాశాలతో స్వయం గా న్యాయబద్ధంగా చట్ట పరిధి లో వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి చెందుతూ ప్రశాంతం గా జీవించాలని కొల్లాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ యువతకు పిలుపునిచ్చారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో ఆర్డీవో కార్యాలయము సమీపం లో ఎంపీడీవో కార్యాలయ వ్యాపార దుకాణాలలో జర్నలిస్టు రాజేష్ గౌడ్ నూతనం గా ఏర్పాటు చేసిన "యూనిక్ బేకరీ"ని కొల్లాపూర్ సిఐ మహేష్, కొల్లాపూర్ ఎస్సై హృషీకేష్ లు సోమవారం రోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 99 టీవీ ఛానల్ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ రిపోర్టర్ రాజేష్ గౌడ్ ఆహ్వానం మేరకు సిఐ మహేష్, ఎస్ఐ హృషీకేష్ యూనిక్ బేకరీ ని ఘనం గా ప్రారంభించి, అనంతరం యూనిక్ బేకరీ యజమాని రాజేష్ గౌడ్ తో కలిసి సిఐ మహేష్, ఎస్సై హృషీకేష్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ ఆహ్వానం మేరకు వచ్చి బేకరీ ని ప్రారంభించిన సిఐ మహేష్, ఎస్ఐ హృషీకేష్ లను 99టీవీ ఛానల్ రిపోర్టర్ రాజేష్ గౌడ్ ఘనం గా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భం గా సీఐ మహేష్ మాట్లాడుతూ రాజేష్ గౌడ్ వ్యాపార రంగం లో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని, కస్టమర్లకు కావాల్సిన నాణ్యత కలిగిన తినుబండారాలను అందజేసి న్యాయబద్ధం గా, చట్టపరిధి లో తన వ్యాపారాన్ని దినదినాభివృద్ధి చేసుకోవాలని సీఐ మహేష్ ఆకాంక్షించారు. యువత తాము ఆశించిన ఉద్యోగాలు రావడం లేదని నిరాశ నిస్పృహలకు లోను కాకుండా తమ కు ఉన్న విద్య ఆర్థిక వనరులతో ఎవరైనా సరే సమయం వృధా చేసుకోకుండా ఏదైనా వ్యాపారం చేసుకుంటూ ఆర్థిక పరం గా స్థిరపడుతూ జీవితం లో రాణించాలని సీఐ మహేష్ యువతకు, నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ బేకరీ ప్రారంభ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల నాగరాజు, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ ధర్మ తేజ, టియూడబ్ల్యూజే ఐజేయు కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొల్ల%శీ% వెంకటస్వామి, టి డబ్ల్యూజేఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రయ్య, రేసోజు సురేష్,క్యూ న్యూస్ జిల్లా ఉమ్మడి స్టాప్ రిపోర్టర్ రాజశేఖర్, జర్నలిస్టులు యస్.పి. మల్లికార్జున సాగర్, ముస్తాక్, కేశవ్, వెంకటస్వామి, వెంకటేష్ చారి, పట్టాభి, పుల్లయ్య, నరసింహ, కిరణ్ తదితరులు పాల్గొని బేకరీ ని ప్రారంభించిన సహచర మిత్రుడు రాజేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 11 కెవి విద్యుత్ లైను తొలగించాలని కాలనీ వాసుల ధర్నా..



**కొల్లాపూర్, జూన్ 16 (నేటి సత్యం ప్రతినిధి)** తమ ఇండ్ల మీదుగా వెళుతూ ప్రమాదాలను కలగజేస్తున్న 11 కేవీ విద్యుత్ లైనును వెంటనే తొలగించాలని కోడేరు మండల నివాసులు కోడేరు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు సోమవారం రోజు ధర్నా నిర్వహించారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గముకోడేరు మండల కేంద్రం లో తాము నివాసము ఉండే ఎస్సీ కాలనీ మీదు గా 11 కేవి విద్యుత్ లైన్ వెళ్ళుతూ ప్రమాదాలను కలుగ చేస్తున్నదని ఎస్సీ కాలనీ వాసులు ఆందోళనలను వ్యక్తం చేశారు. న ఎస్సీ కాలనీ మీదుగా వెళ్లిన 11 కెవి లైన్ వల్ల చాలా ప్రమాదాలు జరిగాయని వారు గుర్తు చేశారు. మళ్ళీ అదే మాదిరి గా ఎస్సీ కాలనీ మీదు గా మరో 11కే వి లైన్ తీసుకు వెళ్తున్నారని లెవెన్ కె.వి లైన్ ను వెంటనే తొలగించాలని వారు విద్యుత్ శాఖ అధికారులను డిమాండ్ చేస్తూ కోడేరు మండల కేంద్రం లోని విద్యుత్ సబ్టేషన్ ముందు ఆందోళన చేస్తూ విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 17 జూన్ 2025

# మాజీ అయిన 5వ వార్డు కౌన్సిలర్ మహమూదా బేగం తిరిగి వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం జరిగినది.

**కొల్లాపూర్. నేటి సత్యం. జూన్ 16** కాగా రాష్ట్రం లో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినా తెలంగాణ రాష్ట్ర ఖజానా లో నిధుల లేవు అని అధికార పార్టీ చెబుతూ కొల్లాపూర్ మున్సిపాలిటీ లో కౌన్సిలర్లకు ఆదాయం చేకూర్చే ఎలాంటి అభివృద్ధి పనులు ఉన్న అతి తక్కువ కాలం లో జరగక పోవడం తో కొల్లాపూర్ మున్సిపాలిటీకి కౌన్సిలర్లుగా ఎన్నికైన వారు ఆర్థికము గా నిలదొక్కు కోలేక అప్పుల ఊబిలో కూరుకపోయి ఉన్నారు. కాగా ప్రస్తుతం మున్సిపాలిటీలకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించ నున్నట్లు ప్రభుత్వం మంత్రులు ప్రకటనలు చేస్తున్నా ప్రస్తుతం కొల్లాపూర్ మున్సిపాలిటీ కి మాజీ కౌన్సిలర్లు గా ఉన్న అభ్యర్థులు అలాగే ఫార్వర్డ్ బ్లాక్ నుండి కృష్ణారావు అనుచరులుగా ఎన్నికై కృష్ణారావు మాజీ అవడం తో బిఆర్ఎస్ పార్టీ లోకి చేరి, మళ్లీ కృష్ణారావు కొల్లాపూర్ శాసనసభ్యులుగా అలాగే రాష్ట్ర మంత్రిగా ఎన్నిక కావడం తో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి తిరిగి "జంప్" అయిన కౌన్సిలర్లు త్వరలో జరగబోయే కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో మంత్రి జూపల్లి కృష్ణారావు తాము పోటీ చేసేందుకు అవకాశం ఇస్తారో..? లేదో..? అని తీవ్ర మీ మాంసాలతో అటు ఇటు కాని పరిస్థితులలో నేడున్నారు.

దీనికి తోడు కొల్లాపూర్ మున్సిపాలిటీ కి ఎన్నికై మాజీయులైన కౌన్సిలర్లలో చాలామంది పై మంత్రి జూపల్లి కృష్ణారావుకు సరైన మంచి అభిప్రాయం లేదని, అలాగే కౌన్సిలర్లు వ్యవహరించిన తీరు పేలవం గా ఉన్నదని దీనికి తోడు త్వర లో జరగ బోయే కొల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ స్థానము ను ఈ పర్యాయము ఓసి కి చెందిన పురుషులకు కేటాయింపు చేసి తన బంధువైన వ్యక్తి కి కొల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ గా చేయాలని మంత్రి, కొల్లాపూర్ శాసనసభ్యులు జూపల్లి కృష్ణారావు లోలోపల ప్రయత్నాలు చేస్తున్నారని వార్తలు పొగలు సెగలుగా ఎగిసిపడుతున్నాయి.

ఇలాంటి పరిస్థితులలో కొల్లాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు గా కొనసాగిన తమకు తిరిగి కౌన్సిలర్ గా పోటీ చేసే అవకాశం ను మంత్రి జూపల్లి కృష్ణారావు తమకు ఇవ్వడని అందులో భాగం గానే 19వ వార్డు కౌన్సిలర్ గా ఉండి మాజీ అయిన పట పర్ల శ్రీదేవి గౌతమ్ గౌడు ను కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొల్లాపూర్ శాసనసభ్యులు, మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపిక చేశారని కొల్లాపూర్ లో మున్సిపాలిటీ ఎన్నికల లో కౌన్సిలర్ గా పోటీ చేయాలనుకుంటున్నా ఆశావహులు కొందరు తమ అభిప్రాయాలను మంత్రి జూపల్లి కృష్ణారావు ముందు బాహ్యటం గా వ్యక్తం చేయలేక తమలో తామే గుస గుసలు గా చెప్పుకుంటున్నారు.

త్వరలో జరగబోయే కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో మాజీ లైనా తాము కొల్లాపూర్ మున్సిపాలిటీ తాజా కౌన్సిలర్ గా పోటీ చేస్తామా..? పోటీ చేసే అవకాశం తమకు కృష్ణారావు ఇవ్వక పోతే..? తాజా మాజీలు గా అవుతామా.? అంటూ కొల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు రాజకీయ నైరాస్యము తో దిగులు దిగులుగా గుబులు గుబులు గా తమ అభిప్రాయాలను లోపల వ్యక్తం చేసుకుంటున్నారు.




# సీపీఐ హయత్‌నగర్ మండల 10వ మహాసభను జయప్రదం చేయండి: ఆందోజు రవీంద్ర చారి



**హయత్ నగర్ : జూన్ 16 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో జూన్ 17న హయత్‌నగర్‌లోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జరుగనున్న 10వ మండల మహాసభన జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, మూడేళ్లకు ఒకసారి జరిగే ఈ మహాసభలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని, మండల స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి చాటిచెప్పే వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఎమ్మెల్సీ కామ్రేడ్ నెల్లికంటి సత్యం, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాలమాకుల జంగయ్య హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలు సీపీఐ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని, ఈ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రతి మండలంలో పార్టీ గౌరవాన్ని చాటేలా సభలు, సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందని తెలిపారు. వందేళ్ల చరిత్ర కలిగిన సీపీఐ ప్రజల కోసం నిరంతరంగా పోరాడుతోందని, భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని తెలియజేశారు. జూన్ 17న నిర్వహించబోయే ఈ మహాసభను ప్రతి కార్యకర్త విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# పాలస్తీనా - ఇరాన్ లపై యుద్ధ దాడులు అమెరికా సామ్రాజ్యవాద కుట్రలో భాగమే

**ఇజ్రాయిల్ ను - ఉక్రేనియన్ ప్రోత్సాహి స్తున్న - అమెరికా బారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది**

**ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలి**

**యంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశంలో**

**రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు**



**మియాపూర్. నేటి సత్యం. జూన్ 16**16-6-2025 రోజున యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం మియాపూర్ యం ఎ నగర్ ఆఫీసు లో కామ్రేడ్ కర్ర దానయ్య గారి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి గారు మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదం - పెట్టుబడి దారీ విధానం సంక్షోభం లో చిక్కు కొని ఆ విధానం అనుసరిస్తున్న అమెరికా అనేక ఆర్థిక సమస్యలతో అంతరంగిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కారణంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక దేశాల పై ఆర్థిక సుంకాలు, ట్యాక్సీలు విధిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంతరంగిక సమస్యలను ఎగదోసి, సరిహద్దు దేశాలతో సమస్యలను ఎగదోసి సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు యుద్ధ వాతావరణం కల్పించి యుద్ధాలు చేస్తున్న తీరు భారత దేశం - పాకిస్తాన్ సమస్య, ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ఇజ్రాయిల్ - పాలస్తీనా గాజా యుద్ధ సమస్య, నేడు ఇజ్రాయెల్ ఇరాన్ పై సాగిస్తున్న యుద్ధ దాడులు యావత్ సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు పేద, వర్తమాన అభివృద్ధి చెందుతున్న దేశాలలో దోపిడీ ని పెంచి పోషిస్తున్న తీరు అంతర్గత సమస్యలను పోషించి నేడు పతనం చెందుతున్న తీరు తో యుద్ధాలను ఎగదోయటం జరుగుతుంది అని ఆ క్రమంలోనే నేడు ప్రపంచంలో వివిధ దేశాల్లో జరుగుతున్న యుద్ధ పరిస్థితులు దెబ్బ తింటున్న సామ్రాజ్యవాదం - పెట్టుబడి దారీ వ్యవస్థ ను తేటతెల్లం చేస్తుంది అని దీనికి ప్రత్యామ్నాయం సోషలిస్టు వ్యవస్తె తప్ప ఈ పెట్టుబడి దారీ, సామ్రాజ్య వాద వ్యవస్థ కాదని అందుకు అనుగుణంగా ప్రపంచ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి అని, ప్రజలు ప్రజా ఉద్యమాల ద్వారా ఈ దోపిడీ పెట్టుబడి దారీ వ్యవస్థ ను కూల్చాలని పిలుపు నిచ్చారు. దేశంలో బిజెపి గత పదకొండు సంవత్సరాల పాలనలో దేశాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా, మతాలకు అతీతంగా పని చేయకుండా విద్వేష రాజకీయాలను, మతోన్మాద రాజకీయాలను చేస్తున్న తీరు తో ప్రపంచం ముందు తలవంపుల పాలు కావడం జరుగుతుంది అని దీనికి వ్యతిరేకంగా పీడిత ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

యంసిపిఐ ( యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాలలో బాగంగా జూన్ 20 నుంచి జిల్లా వ్యాప్తంగా పౌరహక్కుల పరిరక్షణ - ఓంకార్ గారి పాత్ర అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం లు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని జూన్ 28 వ తేదీన తహసీల్దార్ ఆఫీసు ల ముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేయాలని నిర్ణయించింది

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై అనుసరిస్తున్న సాచవేత విధానానికి వ్యతిరేకంగా గ్రామ, వార్డు స్తాయి లో ప్రజా ఉద్యమాలను పెద్ద ఎత్తున నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశం లో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, జిల్లా సహయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కమిటీ సభ్యులు కుంభం సుకన్య, వి.తుకారాం నాయక్,తాండ్ర కళావతి, పి . భాగ్యమ్మ, అంగడి పుష్ప, టి. నారాయణ, విమల , యల్. రాజు, వై, రాంబాబు, పి. శ్యాంసుందర్, ఇస్లావత్ దశరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు పాస్ పెంపు పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమే

**బస్సు పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలవకుర్తి నియోజకవర్గంలో ఏఐఎస్ఎఫ్ నిరసన తెలియజేయడం జరిగింది**



**కల్వకుర్తి. నేటి సత్యం. జూన్ 16** రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ విద్యార్థుల బస్ పాస్ చార్జీలపై 20 శాతం పెంపు వలన పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని వెంటనే పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ మార్గం జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువు నిమిత్తం ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్లి చదువుని కొనసాగిస్తున్న పరిస్థితి ఉందని, ఇప్పటికే పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోడానికి సౌకర్యాలు లేకపోయినా ప్రభుత్వ కళాశాలలు చదువుతూ తమ చదువును కొనసాగిస్తున్నటువంటి తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా బస్ చార్జీలు పెంపుతో పేద విద్యార్థుల పై మరింత భారం పడుతుందన్నారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతానికి పైగా పెంచుతున్నామని ఆర్టీసీ సంస్థ ప్రకటించినదని విద్యార్థులు బస్సు పాస్ ధర 20% పెంపును అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ వ్యతిరేకిస్తుందన్నారుప్రస్తుతం పెరిగిన ఖర్చులు కారణంగా విద్యార్థులు బస్సు పాసు ధరలు పెంచినట్లు అధికారులు వెల్లడించడం తగదన్నారు. పెంచిన ధరలతో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ,బస్ పాస్ ధరలు పెంచడం ఎంతవరకు సబబు అని అన్నారు. విద్యార్థుల పెంచిన బస్సు పాస్ ధరలను తగ్గించి విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాగర్ కర్నూల్ జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నామన్నారు. బస్ పాస్ పెంపు తో విద్యార్థులు తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కానున్నదని రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 11 లక్షల వరకు బస్సు పాసులు ఉన్నాయని విద్యార్థుల పైన అధిక భారం మోపకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని విద్యార్థుల పెంచిన బస్ పాసులు ధరలు తగ్గించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ చిరంజీవి, ఏఐవైఎఫ్ నాగర్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ ప్రసాద్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

**హస్తినాపురం: జూన్ 16 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** హస్తినాపురండివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి. రైతులకు ప్రతి ఒక్కరికి రైతు భరోసా బ్యాంకు అకౌంట్లో పడనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సాగర్ రింగ్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ వల్ల లక్షలాది రైతన్నలు రుణ విముక్తిని చేసిందన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ పదే పదే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యుత్తు ఉండదని ప్రజలు ఓట్లు వేసి మోసపోతారని ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ హామీలను నమ్మి ఓటు వేసి గెలిపించినందుకు నేడు 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో ఉత్పత్తి అవ్వడమే కాకుండా ప్రభుత్వం వేగంగా ధాన్యం సేకరించినట్లు తెలిపారు. సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్కు 500 రూపాయలు అదనంగా చెల్లించి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. 1300 కోట్ల రైతన్నలకు అదనంగా 500 రూపాయల చొప్పున అందిస్తున్నట్లు తెలిపారు. ఈసారి సీజన్ రాకముందే రైతన్నల పెట్టుబడినీ దృష్టిలో ఉంచుకొని ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా కింద ప్రతి రైతు ఖాతాలో డబ్బులు వేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు అండగా ఉంటుందని నిరూపించినట్లు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు ఎన్ని విమర్శలు చేసినా అవన్నీ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి మూడవసారి ఎన్నికలకు పోయేముందు అది తు తు మంత్రంగా అమలు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న వారికి ఫ్రీ కరెంటు ఇస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా మహిళలకు బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను దివాలా తీసింది అని దానిని అధిగమించి ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, అనసూయ, రోహిత్, నరేందర్, అమీర్, సాయి రామ్, రీత్విక్, కిషోర్, షాకీర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులతో ముఖాముఖి



**నాగర్ కర్నూల్. నేటి సత్యం. జూన్ 16** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు రైతుల అభ్యున్నతి కోసం చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా, నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన తెలకపల్లి మండలం దాసుపల్లి గ్రామంలో రైతు వేదిక నందు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ శాసనసభ్యులు శ్రీ కూచకుళ్ళ రాజేష్ రెడ్డి గారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చేపట్టిన "రైతు మనోభావాల అధ్యయనం"లో భాగంగా జిల్లాలోని ప్రధాన సమస్యలపై చర్చించారు. కూచకుళ్ళ రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ:"రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. మద్దతు ధరల మీద స్పష్టమైన విధానం, తగినవేళ పంట సలహాలు, ఉచిత విత్తనాల పంపిణీ లాంటి చర్యలు తీసుకుంటున్నాం. ఈ వేదికల ద్వారా రైతుల నుండి నేరుగా స్పందన తీసుకోవడం వల్ల మేము పక్కా కార్యాచరణ రూపొందించగలుగుతున్నాం."ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మండల తహసీల్దార్‌లు, మరియు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతుల్లో విశ్వాసాన్ని నింపినదిగా అధికారులు తెలిపారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 17 జూన్ 2025

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

**హస్తినాపురం: జూన్ 16 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** హస్తినాపురండివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి. రైతులకు ప్రతి ఒక్కరికి రైతు భరోసా బ్యాంకు అకౌంట్లో పడనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సాగర్ రింగ్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ వల్ల లక్షలాది రైతన్నలు రుణ విముక్తిని చేసిందన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ పదే పదే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యుత్తు ఉండదని ప్రజలు ఓట్లు వేసి మోసపోతారని ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ హామీలను నమ్మి ఓటు వేసి గెలిపించినందుకు నేడు 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో ఉత్పత్తి అవ్వడమే కాకుండా ప్రభుత్వం వేగంగా ధాన్యం సేకరించినట్లు తెలిపారు. సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్కు 500 రూపాయలు అదనంగా చెల్లించి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. 1300 కోట్ల రైతన్నలకు అదనంగా 500 రూపాయల చొప్పున అందిస్తున్నట్లు తెలిపారు. ఈసారి సీజన్ రాకముందే రైతన్నల పెట్టుబడినీ దృష్టిలో ఉంచుకొని ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా కింద ప్రతి రైతు ఖాతాలో డబ్బులు వేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు అండగా ఉంటుందని నిరూపించినట్లు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు ఎన్ని విమర్శలు చేసినా అవన్నీ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి మూడవసారి ఎన్నికలకు పోయేముందు అది తు తు మంత్రంగా అమలు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న వారికి ఫ్రీ కరెంటు ఇస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా మహిళలకు బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను దివాలా తీసింది అని దానిని అధిగమించి ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, అనసూయ, రోహిత్, నరేందర్, అమీర్, సాయి రామ్, రీత్విక్, కిషోర్, షాకీర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# చీమలకుంటపల్లిలో దొంగల బీభత్సం..

**గన్నేరువరం, నేటి సత్యం న్యూస్: జూన్ 16(ముడికే రమేష్ యాదవ్)**గన్నేరువరం మండలం చీమలకుంటపల్లి గ్రామంలో భామండ్ల సరోజన , వయసు 50 సంవత్సరాలు అను ఆమె తన కొడుకు దగ్గరికి గత ఐదు రోజుల క్రితం హైదరాబాదుకు వెళ్ళి తిరిగి నిన్న సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తన ఇంటిలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి ఇల్లు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని పావుతులం బంగారం చైన్ , వెండి పట్టిలు మరియు నగదు దొంగలించుకుని వెళ్ళినారు. భామండ్ల సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ నరేందర్ రెడ్డి దర్యాప్తు ప్రారంభించారు.

# గురువారం షిరిడీ సాయిబాబును ఇలా పూజించి చూడండి..

# అనుగ్రహంతో కష్ట, నష్టాలు దూరం అవుతాయి..

షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు.గురువారం సాయిబాబా ఆరాధనకు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకే సాయిబాబాను విశ్వసించే వారు ఆయనను పూజలతో పూజించడమే కాకుండా ఆయన ఆశీస్సులు పొందేందుకు ఉపవాసం కూడా ఉంటారు. సాయిబాబాను హృదయపూర్వకంగా ఆరాధిస్తే తన భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తాడని విశ్వాసం. ఎవరైనా షిర్డీ సాయిబాబాను మనస్ఫూర్తిగా ఆరాధిస్తే, ఆయనను స్మరిస్తే, సాయిబాబా తమ జీవితంలో ఆనందాన్ని నింపుతాడని నమ్మకం. గురువారం రోజున చేసే పూజ విధానం .. ప్రాముఖ్యతను ఈ రోజు తెలుసుకుందాం.షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు. విశ్వాసాల ప్రకారం, సాయిబాబా తనను పూర్తి విశ్వాసంతో పూజించే భక్తులకు ఎటువంటి కష్టము ఎదురైనా వాటిని తొలగిస్తాడని విశ్వాసం.



**సాయి పూజ విధానం**

సాయిని పూజించాలంటే ముందుగా గురువారం బ్రహ్మ ముహూర్తంలో మేల్కొని.. అభ్యంగ స్నానమాచరించాలి.
వాస్తు శాస్త్రం ప్రకారం ఇల్లు ఎలా ఉండాలి, ఏ దిశలో ఏమి ఉండాలి? పూర్తి వివరాలు మీ కోసం..
స్నానం చేసిన తర్వాత సాయిబాబాను ధ్యానించాలి. గురువారం ఉపవాస దీక్షను చేపట్టాలి.
శరీరం, మనస్సు స్వచ్ఛంగా ఉండేలా చూసుకుని సాయిబాబా విగ్రహం లేదా చిత్రపటం ప్రతిష్ఠించి.. దానిపై గంగాజలం చల్లండి. విగ్రహంపై పసుపు రంగు వస్త్రాన్ని ఖచ్చితంగా ఉంచాలి. సాయిబాబా విగ్రహానికి కుంకుమ, పూలు, అక్షతలు కూడా సమర్పించాలి.
పళ్ళెంలో అగరబత్తులు, నెయ్యి వేసి సాయిబాబాకు హారతినివ్వాలి.
ముఖ్యంగా విగ్రహానికి పసుపు పుష్పాలను సమర్పించండి. అనంతరం అక్షత, పసుపు పువ్వులను చేతిలోకి తీసుకుని బాబా కథను వినండి.
సాయిబాబా పూజకు పసుపు రంగు శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే బాబాకు పసుపు మిఠాయిలను మాత్రమే సమర్పించండి.పూజ అనంతరం నైవేద్యం పెట్టిన మిఠాయి ప్రసాదాన్ని అందరికీ పంచండి. మీరు దానం చేయగలిగితే, మీ సామర్థ్యం మేరకు ఆపన్నులకు దానం చేయండి.సాయిబాబా ఉపవాసం ఎప్పుడు ఆచరిస్తారు?
సాయిబాబా వ్రతాన్ని ఆచరించడానికి గురువారం అత్యంత విశిష్టత కలిగిన రోజు. బాబా భక్తులు ఈ రోజున ఉపవాసం ప్రారంభించి నియమ నిబంధనల ప్రకారం పూజలు చేయాలి. కనీసం 9 గురువారాలు ఉపవాసం పాటించాలి. ఉపవాస సమయంలో పండ్లు తినడం మంచిది. ఉపవాసం ప్రారంభించేటప్పుడు 5, 7, 9, 11 లేదా 21 వారాలు ఉపవాసం ఉంటానని చెప్పాలి. గురువారం రోజున ఉపవాసం ఉన్నవారు ఈ రోజున పేదలకు ఆహారాన్ని అందించాలి. శక్తిమేరకు దానం చేయాలి. పేదలకు సేవ చేసిన వారి పట్ల సాయిబాబా చాలా సంతోషిస్తారు.
సాయిబాబా ఉపవాసం చేసే విధానం గురువారం సాయిబాబా ఉపవాసం దీక్ష సంకల్పించాలి. బాబాను నిర్మల హృదయంతో పూజిస్తేనే గురువారం వ్రతం చేసిన ఫలితం లభిస్తుంది.చిన్నపిల్లలు, వృద్ధులు లేదా స్త్రీలు ఎవరైనా సరే ఉపవాసాన్ని ఆచరించవచ్చు కానీ ఉపవాసాల సంఖ్య 9 గురువారాలు ఉండాలి.బాబా ఉపవాస సమయంలో మనశ్శాంతి కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇతరులపై పగ పెంచుకోకుండా ప్రయత్నించండి.లేకపోతే పూజ ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.
కఠిన ఉపవాస దీక్ష బాబా మెచ్చరు. కనుక మీ సామర్థ్యాన్ని బట్టి ఈ ఉపవాసాన్ని పాటించవచ్చు. ఒక పూట భోజనం లేదా పండ్లు, అల్పాహారం కూడా తీసుకోవచ్చు. ఏవైనా అనుకోని కారణాల వల్ల మీరు గురువారం ఉపవాసం మిస్ అయితే లేదా అలా చేయలేకపోతే.. ఆ గురువారం లెక్కించవద్దు. నెక్స్ట్ గురువారం ఉపవాసం కొనసాగించండి.ఉపవాస సమయంలో సాయిబాబాకు ప్రసాదం సమర్పించిన తర్వాత, దానిని ఇతరులకు పంచాలి.స్త్రీలు ఉపవాస సమయంలో రుతుక్రమం మొదలైన సమస్యలను ఎదుర్కొంటే లేదా కొన్ని కారణాల వల్ల ఉపవాసం చేయలేకపోతే, వారు ఇతర గురువారాల్లో కూడా ఉపవాసం ఉండవచ్చు.
బాబా ఉపవాసం చేస్తున్న సమయంలో బాబా సచ్చరిత వంటి పుస్తకాలను 5, 11 లేదా 21 పుస్తకాలను బంధువులకు లేదా పొరుగువారికి ఇవ్వవచ్చు. ఇలా చేయడం వలన ఉద్యాపనను పూర్తి అవుతుంది.
ఆఖరి రోజున ఉపవాస సమయంలో ఉపవాసం ఉండే వ్యక్తి పేదలకు అన్నదానం చేయాలి.
ఉపవాస సమయంలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించి దీపం వెలిగించండి.
ఉపవాస సమయంలో మీరు టీ, పండ్లు మొదలైన వాటిని కూడా తీసుకోవచ్చు.
సాయి వ్రతం సమయంలో చేయకూడని తప్పులుసాయిబాబాకు ఉపవాస చేసే సమయంలో ఎవరితోనూ అనుచితంగా ప్రవర్తించకండి.
సాయిబాబాను పూజించేటప్పుడు గొప్పను ప్రదర్శించవద్దు. లేదా ఎక్కువ నైవేద్యాలు పెట్టకూడదు.సాయిబాబాకి ప్రసాదం అందించిన తర్వాత, మరుసటి రోజు ఆ ప్రసాదాన్ని ఎప్పుడూ భద్రపరచకండి.ాయిబాబా కు నైవేద్యంగా పెట్టిన తర్వాత మిగిలిపోయిన ప్రసాదాన్ని ఎప్పుడూ విసిరివేయకూడదు. అందుకు బదులుగా ఆ ప్రసాదాన్ని ఆవులకు, కుక్కలకు లేదా ఇతర జీవులకు పంచండి. షిర్డీ సాయిబాబాను పూజించేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి..

# రాశిఫలాలు




**మేషం**
మానసిక ఆనందం లభిస్తుంది. గతంలో వాయిదా వేయబడిన పనులు పూర్తవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. వృత్తిరీత్యా అభివృద్ధిని సాధిస్తారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. కొన్ని జఠిలమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**వృషభం**
శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. దూర బంధువులతో కలుస్తారు. తద్వారా లాభాలు ఉంటాయి. విదేశయాన ప్రయత్నాలు సంపూర్ణంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభయోగం ఉంటుంది. అన్ని విషయాల్లో విజయాన్ని సాధిస్తారు.

**మిథునం**
మనస్సు చంచలంగా ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధంఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అకాల భోజనం వల్ల అనారోగ్య బాధలను అనుభవిస్తారు. ఆకస్మిక కలహాలకు అవకాశం ఉంటుంది. చెడు సహవాసానికి దూరంగా ఉండటానికి ప్రయత్నించాలి.

**కర్కాటకం**
ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశాలు ఉంటాయి. ఏ విషయంలోనూ స్థిర నిర్ణయాలు తీసుకోలేకపోతారు. అనుకోని ఆపదల్లో చిక్కుకోకుండా గౌరవ, మర్యాదలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త పడటం మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో ఆలస్యంగా అభివృద్ధి ఉంటుంది.

**సింహం**
విదేశయాన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. అనారోగ్య బాధలు అధికమవుతాయి. ఆకస్మిక ధననష్టం ఏర్పడే అవకాశం ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తవహించడం మంచిది. అనవసర వ్యయప్రయాసలు ఉంటాయి. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు.

**కన్య**
బంధు, మిత్రులతో కలుస్తారు. నూతన గృహనిర్మాణ ప్రయత్నం చేస్తారు. ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. కుటుంబ సౌఖ్యం ఉంటుంది. శత్రుబాధలు దూరమవుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోతాయి. ఆరోగ్యం బాగుంటుంది.

**తుల**
గౌరవ మర్యాదలకు లోపం ఉండదు. అనవసర వ్యయప్రయాసలు ఉంటాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. మానసిక ఆందోళనతోనే కాలం గడుపవలసి వస్తుంది. బంధుమిత్రులతో వైరం ఏర్పడకుండా జాగ్రత్తవహించాలి. శారీరకంగా బలహీనులవుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం**
మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు. ప్రయత్న కార్యాలన్నింటిలో విజయం సాధిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకుంటారు. కళల్లో ఆసక్తి పెరుగుతుంది. నూతన వస్తు, వస్త్ర, ఆభరణాలను పొందుతారు.

**ధనుస్సు**
రుణప్రయత్నాలు సులభంగా ఫలిస్తాయి. కుటుంబంలో అనారోగ్య బాధలు ఉంటాయి. బంధు, మిత్రులతో వైరం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. వ్యవహారంలో ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉంది. చేసే పనులలో ఇబ్బందులు వస్తాయి.

**మకరం**
అనుకూల స్థానచలనం కలిగే అవకాశాలు ఉన్నాయి. గృహంలో మార్పును కోరుకుంటారు. ఇతరుల విమర్శలకు లోనవుతారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. ఆకస్మిక ధనవ్యయం అయ్యే అవకాశం. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. రుణప్రయత్నాలు చేస్తారు.

**కుంభం**
స్థిరాస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండటం మంచిది. ఒక అద్భుత అవకాశాన్ని కోల్పోతారు. నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. ప్రయాణాల వల్ల లాభాన్ని పొందుతారు. తలచిన కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. నూతనకార్యాలు వాయిదా వేసుకోకతప్పదు.

**మీనం**
కుటుంబంలో సుఖ, సంతోషాలు ఉంటాయి. ధనధాన్యాభివృద్ధి ఉంటుంది. విద్యార్థులు విజయాన్ని సాధిస్తారు. ప్రయత్నకార్యాలు ఫలిస్తాయి. గృహంలో జరిగే మార్పులు సంతృప్తినిస్తాయి. బంధు, మిత్రులతో కలుస్తారు. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి.

# ది బెస్ట్ హెరిటేజ్ సిటీ.. బుడాపెస్ట్

స్విట్జర్లాండ్ రాజధాని జ్యూరిక్ నుంచి బుడాపెస్ట్ వరకు రైలు మార్గంలో సాగిన మా ప్రయాణం.. దారిపొడవునా మంచుదుప్పటి కప్పుకొన్న యూరప్ పట్టణాలను, పల్లెలనూ దాటుకుంటూ హంగరీ రాజధానికి చేరుకుంది. ఆ వారసత్వ నగరంలో.. అడుగడుగునా అద్భుతాలే! యూరప్ మొత్తంలో అత్యంత సాంస్కృతిక వైవిధ్యం, గొప్ప చరిత్ర కలిగిన నగరం హంగరీ రాజధాని బుడాపెస్ట్. యూరప్ ఖండం నడిమధ్యన ఉన్న బుడాపెస్ట్ నిజానికి 1873లో మూడు నగరాలు (బుడా, ఓబుడా, పెస్ట్) కలిస్తే ఏర్పడింది. బుడా ఓ కొండమీద ఉంటుంది. డాన్యూబ్ నదికి అవల ఉన్న పెస్ట్, ఓబుడా కొంతమేర మైదాన ప్రాంతాలు. గడచిన శతాబ్దకాలంలో రెండు ప్రపంచ యుద్ధాలలో తీవ్రంగా నష్టపోయిన హంగరీ అటు నాజీయిజం నుంచి ఇటు కమ్యూనిజం మీదుగా క్యాపిటలిజం వరకూ అన్ని ఇజాలనూ చవిచూసింది. భిన్నధ్రువాల మధ్య నలిగిపోతూ కష్టనష్టాలకు లోనైంది. మేము బుడా కొండ మీదున్న హిల్టన్ హోటల్‌లో దిగాం. దాని చుట్టూ అనేక పురాతన వారసత్వ కట్టడాలు ఉన్నాయి. తొలిరోజు ఉదయాన్నే లోకల్ టూర్ కోసం క్యాబ్ బుక్ చేసుకున్నాం.





లోకల్ గైడ్‌గా కూడా ఉపయోగపడే డ్రైవర్ కావాలని ముందే చెప్పాం. మేం వెళ్లే సరికి.. నలుపురంగు టొయోటా కారుతో ఆంద్రూ సిద్ధంగా ఉన్నాడు. ముందుగా, పక్కనే ఉన్న కొన్ని ప్రదేశాలు చూశాం.

**ప్రాచీన చర్చి**

మా హోటల్‌కు అనుకుని మత్థేయస్ చర్చి ఉన్నది. కీ.శ 1015లో హంగరీ రాజు సెయింట్ స్టీఫెన్ దీన్ని నిర్మించాడట. అనేక యుద్ధాలు, దాడులలో ధ్వంసమైపోవడంతో, 19వ శతాబ్దం చివరన పునర్నిర్మించారు. పక్కనే ఉన్న మరో చారిత్రక కట్టడం.. ఫిషర్మెన్స్ బాస్టియన్. 1700లలో నిర్మించిన ఒక కోటలోని భాగమే ఈ నిర్మాణం. బుడాపెస్ట్‌కు వెళ్లే ప్రతి టూరిస్ట్ ఈ కట్టడాన్ని తప్పక దర్శించాలి. డాన్యూబ్ నదికి సమాంతరంగా 140 మీటర్ల ప్రాకారం ఉంది. దానికి ఉన్న కిటికీల గుండా నగరం మొత్తం దర్శనమిస్తుంది. అక్కడే చాలాసేపు గడిపి, తదుపరి మజిలీకి బయలుదేరాం.



**వేడినీటి బుగ్గలు**

హంగరీకి సముద్ర తీరం లేకపోవచ్చు. కానీ ఈ దేశానికి విలువైన నీటి సంపద ఉన్నది. దేశమంతా విస్తరించి ఉన్న 1300 వేడి నీటి బుగ్గల్లో (హాట్ స్ప్రింగ్స్) 120 వరకూ ఒక్క బుడాపెస్ట్‌లోనే ఉన్నాయి. ఈ హాట్ స్ప్రింగ్స్‌లో ఔషధ గుణాలున్న ఖనిజాలు కరిగి ఉంటాయి. అందుకే, వందల ఏళ్ల క్రితమే ఇక్కడ అనేక స్నానశాలలు వెలిశాయి. బుడాపెస్ట్‌కు వచ్చే టూరిస్టులు ఆ వెచ్చని నీటిలో సేదతీరుతారు. మా క్యాబ్ డ్రైవర్ మమ్మల్ని 1918లో నిర్మించిన గిల్లెర్ట్ థర్మల్ బాత్‌కు తీసుకువెళ్లాడు. మేం స్నానం చేయలేదు కానీ.. ఆ పరిసరాలు చూసి, ఫొటోలు తీసుకుని వచ్చేశాం.

డాన్యూబ్ నది మీద 1840లలో కట్టిన మొదటి వంతెన చెయిన్ బ్రిడ్జ్. బుడా, పెస్ట్ నగరాలను తొలిసారిగా కలిపిన వారధి ఇదే. ఈ నగరంలో ఎత్తయిన భవంతులేవీ కనపడవు. నగరంలో అత్యంత ఎత్తయిన కట్టడాలు రెండే రెండు. ఒకటి సెయింట్ స్టీఫెన్స్ బాసిలికా, మరొకటి హంగరీ పార్లమెంటు భవనం. రెండూ కూడా 96 మీటర్ల ఎత్తే ఉంటాయి. హంగరీ దేశం క్రీ.శ. 896లో ఉనికిలోకి వచ్చింది. కాబట్టే ఆ రెండు భవంతులూ 96 మీటర్లు ఉంటాయని అంటారు. మేం బుడాపెస్ట్ వెళ్లింది జనవరి నెలలో. కానీ ఈ నగరాన్ని చూడటానికి మంచి సమయం.. మే నెల నుంచి అక్టోబర్ వరకు. మిగతా నెలల్లో వాతావరణం మరీ చల్లగా ఉంటుంది. బుడాపెస్ట్ ప్రజా రవాణా వ్యవస్థ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 1866లో మొదలైన ట్రామ్ సర్వీసు నేటికీ విజయవంతంగా నడుస్తున్నది. 1896లో బుడాపెస్ట్‌లో మొదలైన మెట్రో రైలు యూరప్ ఖండంలోనే అత్యంత పురాతనమైనది. ఈ మెట్రోను యునెస్కో హెరిటేజ్ సైట్‌గా గుర్తించారు. సిటీ బస్సులకైతే కొదవే లేదు. చార్జీలూ చవకే. బుడాపెస్ట్‌లో మరో ఆకర్షణ రూయిన్ బార్లు. రెండో ప్రపంచ యుద్ధం, తర్వాతి పరిణామాల్లో బుడాపెస్ట్‌లో కొన్ని భవంతులు శిథిలం అయ్యాయి. ఆ పాడుబడ్డ భవనాలనే ప్రత్యేక థీమ్ బార్లుగా మార్చారు. ఇవి ప్రతి రాత్రీ సందర్శకులతో కిక్కిరిసిపోతాయి.

**పాదరక్షలు.. రక్తపు మరకలు**

మర్నాడు ఉదయం క్యాబ్‌లో కూర్చునేసరికి సన్నగా ముసురు మొదలైంది. మూడు అంచెల దుస్తులు ధరించినా చలి వణికిస్తూనే ఉంది. మా డ్రైవర్ చెయిన్ బ్రిడ్జి దాటి డాన్యూబ్ నది అంచున ఉన్న రోడ్డు పక్కన ఆపాడు. రెండు గొడుగులు ఇచ్చి ఇక నడవమన్నాడు. మాకేమో చలికి వేళ్లు వంకర్లు పోతున్నాయి. కొద్ది దూరం నడిచాక.. జనం గుమికూడి ఉన్నచోట ఆగమన్నాడు. అక్కడ నేల మీద చెల్లాచెదురుగా కొన్ని బూట్లు పడున్నాయి. దగ్గరికి పోయిచూస్తే కానీ నిజం బూట్లు కావని తెలియలేదు. అవి ఇనుముతో చేసిన బూట్ల బొమ్మలు. రెండో ప్రపంచ యుద్ధంలో డాన్యూబ్ నది ఒడ్డున ఊచకోతకు గురైన యూదుల స్మారకార్థం.. హంగరీకి చెందిన కాన్ తోగే అనే సినిమా దర్శకుడు గ్యులా పార్ అనే శిల్పి కలిసి సృష్టించిన 'ద షూస్ ఆన్ ద డాన్యూబ్ బ్యాంక్' అది. వందలాది యూదులను ఆ నది ఒడ్డున నిలబెట్టి నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపే ముందు.. ఆ పాదరక్షల్ని ఎవరికైనా అమ్ముకోవచ్చు అనే ఉద్దేశంతో అక్కడ వాటిని విడిపించిందట హంతక ముఠా. ఆ చీకటి రాత్రి నాజీల తూటాలకు నేలకొరిగిన యూదులను తలచుకుంటూ, ఆ బూట్లలో పుష్పాలుంచి భారమైన హృదయంతో అక్కడి నుంచి కదిలాం.




అక్కడికి కూతవేటు దూరంలోనే.. హంగేరియన్ పార్లమెంటు భవనం ఠీవిగా దర్శనమిచ్చింది. 1902లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ భవంతి యూరప్ ఖండంలోనే అతి పెద్ద పార్లమెంటు భవనం కూడా. భవంతి ఆవరణలో 88 మంది హంగేరియన్ పాలకులు, రాజులు, మిలిటరీ కమాండర్ల విగ్రహాలు పెట్టారు. అందులో కొన్నిటి పేర్లు చదువుతూ ముందుకు సాగాం. అక్కడినుంచి నగరంలోని ప్రధాన షాపింగ్ ప్రాంతం వాసీ స్ట్రీట్‌కు తీసుకెళ్లాడు మా క్యాబ్ డ్రైవర్. అక్కడే కొంత షాపింగ్ చేసి, మధ్యాహ్న భోజనం కూడా చేశాం.

**హీరోస్ స్క్వేర్**

రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీ పక్షాన నిలిచిన హంగేరియన్ పాలకులు సుమారు ఆరు లక్షల యూదులను ఊచకోత కోశారని చెప్పుకొచ్చాడు మా డ్రైవర్. యుద్ధం ముగిశాక రష్యా అధీనంలోకి వెళ్లింది హంగరీ. అప్పుడు, ఇంకోరకం హత్యాకాండ మొదలైంది. స్టాలిన్ నాయకత్వంలోని రష్యా కనుసన్నల్లో నడిచే ప్రభుత్వాలు మరోరెండు లక్షల మంది హంగేరియన్ల ఉసురు తీశాయి. సుమారు నాలుగు దశాబ్దాల కమ్యూనిస్ట్ పాలన తరువాత.. 1980లో జరిగిన తిరుగుబాటు కారణంగా క్యాపిటలిస్ట్ ప్రభుత్వం వచ్చిందని వివరించాడు. ఆరోజు కూడా ఆకాశం మేఘావృతమైంది. అప్పుడప్పుడూ చినుకులు రాలుతున్నాయి. మాటల్లోనే బుడాపెస్ట్ నడిబొడ్డున ఉన్న హీరోస్ స్క్వేర్ చేరుకున్నాం. 1896లో హంగరీ సహస్రాబ్ది సందర్భంగా ఇక్కడే ఓ స్మారక చిహ్నం నిర్మించారు. 1932లో దీనికి హీరోస్ స్క్వేర్‌గా నామకరణం చేశారు. నలుదిక్కులా అందమైన భవంతులతో, స్క్వేర్ మధ్యలో ఒక భారీ స్తూపంతో ఆకట్టుకునేలా ఉందీ ప్రదేశం. బుడాపెస్ట్‌లో చివరి రోజు సాయంత్రం మిత్రులమంతా డాన్యూబ్ నది ఒడ్డున కూర్చున్నాం. ప్రపంచంలోనే అత్యధికంగా.. పది దేశాల గుండా ప్రవహించే మహానదిలో నిర్మలంగా పారుతున్న ఆ నీటికేసి చూస్తే.. ఇజాల మత్తులో పడి మూర? పుమానవులు ఈ నదిలో ఎంత నెత్తురు పారించారో కదా అనిపించింది. మనసు చివుక్కుమంది.

# హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !







సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు. సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**లక్నవరం సరస్సు..** నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.

**శామీర్‌పేట్ లేక్..** హైదరాబాద్ శివారు ప్రాంతమైన శామీర్‌పేట్ సికింద్రాబాద్‌కు 20 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ ఎన్నో విలాసవంతమైన రెస్టారెంట్లు, హోటళు ఉన్నాయి. ఇక్కడ ఉన్న జింకల పార్క్‌లో జింకలతో పాటు నెమళ్లు, అనేక రకాల పక్షులు కనిపిస్తాయి.

**డిండి..** నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

**కొండపోచమ్మ..** నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

**అనంతగిరి..** ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది. ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

**కీసరపోదాం..** ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు.. 'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

**రాచకొండ కోట..** నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి. హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4 గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకూర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు. ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలు న్నాయి. ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చెర వంటివి ఉన్నాయి.

**నల్లమల అడవులు..** నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.

**సిటీ చుట్టూ థీమ్‌లు..** ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**అబ్బురపరిచే పార్కులు..** హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 17 జూన్ 2025

# ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో 'కళ్లు' బాగోలేవని విమర్శించేవారు



టీజర్ బాగున్న సినిమాలన్ని బాగుండాలన్న రూల్ లేదు. ట్రైలర్ లో అదరగొట్టేసి.. ఆ తర్వాత అడ్రస్ లేకుండా పోయిన సినిమాలకు కొదవ లేదు. రెండు వారాల క్రితం రిలీజ్ అయిన విరూపాక్ష వీటికి భిన్నం. ట్రైలర్ తో ఆకర్షించి.. సినిమాతో మనసు దోచేసిన ఈ మూవీకి కలెక్షన్ల వర్షం ఎంతలా కురిసిందో తెలిసిందే. సాయి ధరమ్ తేజ్ కెరీర్ లో అత్యధిక వసూళ్లు సాధించిన ఈ మూవీ మీద ఆసక్తికర చర్చ నేటికి సాగుతోంది.సాయి ధరమ్ తేజ్ ఇమేజ్ ను.. మార్కెట్ ను పెంచేసిన ఈ మూవీ కారణంగా హీరోయిన్ సంయుక్త కు కూడా హెల్ప్ చేసిందని చెప్పాలి. ఆమె ధరించిన పాత్ర ఆమెకు నెగిటివ్ అయ్యే అవకాశం ఉన్నా.. ప్రేక్షకుల మనసులో మాత్రం పాజిటివ్ గానే రిజిస్టర్ కావటమే కాదు.. ఆమె అందానికి ఫిదా అయిపోయిన ప్రేక్షకులెందరో. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమె ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు.తన సినిమా జర్నీ గురించి ఆమె ఆసక్తికర విషయాల్నివెల్లడించారు.

విరూపాక్ష మూవీలో ఆమె కళ్లు హైలెట్ కావటమే కాదు.. ఆమె కళ్లను పొగిడే సీన్ ప్రత్యేకంగా ఉండటమే కాదు.. ఆమె కళ్ల అట్రాక్షన్ లో పడిపోవటం ఖాయం. అలాంటి అందమైన కళ్లను పట్టుకొని.. మొదట్లో విమర్శలు చేసేవారన్నారు.కెరీర్ ఆరంభంలో లభించిన అవకాశాల్ని వినియోగించుకునే వేళలో.. తన కళ్ల మీద బోలెడన్నివిమర్శలు చేయటంతో పాటు.. చిన్న కళ్లు అని వేలెత్తి చూపేవారని పేర్కొన్నారు. అలాంటిది విరుపాక్షలో తన కళ్ల కారణంగా ఈ అవకాశం లభించిందని చెప్పారు.

2021లో బింబిసారలో తనకు అవకాశం లభించిన సమయంలో ఆ సినిమాను రెండు భాగాలుగా చేస్తామని చెప్పారన్నారు. కథ విన్నంతనే భిన్నంగా ఉందని ఒప్పుకున్నట్లు చెప్పిన సంయుక్త.. తర్వాత తన పాత్రకు మార్పులు జరిగాయన్నారు. అయినా తాను బాధ పడటం లేదని.. అంతిమంగా సినిమా బాగా వచ్చిందా? రాలేదా? అన్నదే తాను చూస్తానని చెప్పారు.

బింబిసార విడుదలయ్యాక తనకు విరూపాక్ష టీం నుంచి కాల్ వచ్చిందన్నారు. దర్శకుడు కార్తిక్ జూమ్ కాల్ చేసి.. రెండున్నర గంటల పాటు కథ చెప్పి.. సింగిల్ లైన్ నేరషన్ అన్నారన్నారు. ఆడిషన్ కు రమ్మని చెప్పి.. కళ్ల పైనే ఆడిషన్ చేశారన్నారు. ప్రేమ.. కోసం.. జాలి.. ఇలా పలు భావోద్వేగాల్ని కళ్లతో పలికించమని చెప్పారని.. వారు పెట్టిన పరీక్షలో తాను పాస్ అయినట్లు చెప్పారు.

తన కెరీర్ ఆరంభంలో తన కళ్ల గురించి చాలా విమర్శల్ని ఎదుర్కొన్నట్లు చెప్పారు. ఇప్పుడు అవే కళ్లతో ఇంత మంచి అవకాశం వచ్చిందని చెప్పారు. చూసే కళ్లకు తగ్గట్లే.. కళ్ల అందం తెలుస్తుందన్న విషయం సంయుక్తకు ఇప్పుడు కచ్చితంగా అర్థమై ఉంటుంది.

# రకుల్ బోల్డ్ లుక్.. అదిరిందమ్మా..



టాలీవుడ్ లో టాప్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగింది రకుల్. టాలీవుడ్ లోని సీనియర్ హీరోలను మినహాయించి స్టార్ హీరోలందరితోనూ నటించింది. ఆమె ఖాతాలో మంచి హిట్లే ఉన్నాయి. ప్రస్తుతం దక్షిణాదిన అవకాశాలు సన్నగిల్లడంతో దక్షిణాదిన సెటిల్ అయ్యింది. అక్కడ అడపదడపా ఛాన్స్ లు దక్కించుకుంటోంది.టాలీవుడ్ జనాలకు సినిమాల పరంగా కాస్త దూరమైనా సోషల్ మీడియా ద్వారా అలరిస్తూనే ఉంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన హాట్ క్లీవేజ్ షో ఫోటోలు దిగి షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లూ కలర్ డ్రెస్ లో మెస్మరైజ్ చేసింది. హాట్ నెస్ మొత్తం రంగరించి పోసినట్లుగా ఉంది ఆ ఫోటో షూట్.

బ్లూరంగు డ్రెస్ లో తన ఎద అందాలను మొత్తం ముందర ఉంచి.. కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తోంది. మరీ ఇంత హాట్ నెస్ తట్టుకోవడం మా వల్ల కాదు అని అనేలా ఆమె అందాల ప్రదర్శన చేసేసింది. ఎద అందాలతో పాటు థైస్ షో కూడా చేసింది. ఆ ఫోటోలు చూసి కుర్రాళ్లు తట్టుకోవడం కష్టమే. ఇక రకుల్ కెరీర్ విషయానికి వస్తే..గత ఏడాది రకుల్ నటించిన 5 హిందీ చిత్రాలు విడుదలయ్యాయి. అటాక్ రన్ వే 34 డాక్టర్ జి కట్ పుట్లీ తాజాగా థాంక్ గాడ్ నెలల వ్యవధిలో విడుదలయ్యాయి. అయితే ఒక్కటి కూడా విజయం సాధించలేదు. అయినా ఆమెకు అడపదడపా ఆఫర్స్ రావడం విశేషం. ఆమె లేటెస్ట్ రిలీజ్ ఛత్రీవాలీ హిట్ టాక్ తెచ్చుకుంది. రకుల్ కెరటం సినిమాతో టాలీవుడ్ గడప తొక్కిన రకుల్ ప్రీత్.. చాలా తక్కువ కాలంలోనే స్టార్ స్టేటస్ పట్టేసింది. ఈ సినిమా తర్వాత వెంకటాద్రి ఎక్స్ప్రెస్ రఫ్ లౌక్యం కరెంట్తీగ ధ్రువ నాన్నకు ప్రేమతో కిక్2 స్పైడర్ మన్మథుడు 2 లాంటి సినిమాల్లో నటించి ప్రేక్షకుల మెప్పు పొందింది.దఅందులో కొన్ని బ్లాక్ బస్టర్లు కూడా అయ్యాయి. ప్రస్తుతం తెలుగులో అవకాశాలు పూర్తిగా తగ్గిపోవడంతో ఆమె పూర్తిగా బాలీవుడ్ కే అంకితమయ్యారు. మరి భవిష్యత్తులో సీనియర్ హీరోలకు జోడిగా మళ్లీ తెలుగులో నటిస్తుందేమో చూడాలి.

# ఆ సర్ఫింగ్ బోర్డ్ వెనక దాక్కున్నది ఎవరు కియరా?



కియరా అద్వాణీ పరిచయం అవసరం లేదు. మహేష్ సరసన 'భరత్ అనే నేను' సినిమాతో టాలీవుడ్ ఆరంగేట్రం చేసిన కియరా ఆ తర్వాత రామ్ చరణ్ సరసన 'వినయ విధేయ రామ' చిత్రంలో నటించింది. ప్రస్తుతం చరణ్ సరసన ఆర్.సి 15లో నటిస్తోంది. తమిళ స్టార్ డైరెక్టర్ ఎస్.శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అటు బాలీవుడ్ లోను వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది.కియరా కెరీర్ స్పీడ్ కొనసాగుతున్న క్రమంలోనే ప్రియుడు సిద్ధార్థ్ మల్హోత్రాని పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత సిద్ధార్థ్ వర్క్ కమిట్ మెంట్లతో బిజీ అవ్వడం వల్ల హనీమూన్ ఆలస్యమైంది. అయితే ఇంతలోనే అతడు తన ప్రియసఖితో ఇదిగో ఇలా బీచ్ వెకేషన్ ని ప్లాన్ చేసాడు. బికినీ బీచ్ వేడుకల్లో కియరా ఫుల్ హ్యాపీ మూడ్ లో కనిపిస్తోంది. చూస్తుంటే నీలి సముద్రంలో సర్ఫింగ్ కి వెళ్లేందుకు కియరా అన్ని విధాలా ప్రిపేర్డ్ గా కనిపిస్తోంది.కియారా స్మోకింగ్ హాట్ బీచ్ వేర్ తో ఆకర్షణీయమైన అవతార్ లో సర్ఫింగ్ బోర్డ్ ను పట్టుకుని ఇలా ఫోజులిచ్చింది. అద్భుతమైన ఈ లుక్ లో కియారా గ్లామర్ ఎలివేషన్ పై యూత్ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ పోస్ట్ కి 'బీచ్ ప్లీజ్' అని కియరా క్యాప్షన్ ఇచ్చింది. ఈ లుక్ లో టై అండ్ డై సరోంగ్ కి జోడీగా హాట్ వైట్ బాడీసూట్ లో కియరా అందాలు వేడెక్కిస్తున్నాయి.కియారా ప్రతిసారీ బీచ్ వెకేషన్ ని అమితంగా ఇష్టపడుతుంది. జూలై 2021లో బోల్డ్ ఎల్లో బికినీలో ఉన్న ఫోటోను ఇటీవల కియరా షేర్ చేయగా అది వైరల్ అయ్యింది. ఇది త్రోబాక్ ఫోటో అని తన పోస్ట్ లో పేర్కొంది. ఇంతలోనే మరోసారి బీచ్ వెకేషన్ లో సర్ఫింగ్ కి సిద్ధమైంది కియరా. ఇంతకీ కియరా ఫోజులు సరే.. ఆ సర్ఫింగ్ బోర్డ్ వెనక ఎవరున్నారు? అంటూ అభిమానులు చిలిపిగా కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల భూల్ భులయ్యా 2 (2022) -జగ్ జగ్ జీయో (2022) చిత్రాల్లో అద్భుత నటనతో ప్రశంసలు అందుకున్న కియరా షేర్ షా చిత్రంలో సిద్ధార్థ్ సరసన నటించింది. తదుపరి రామ్ చరణ్ నటిస్తున్న పాన్ ఇండియా యాక్షన్ చిత్రం ఆర్.సి 15 పై భారీ హోప్స్ తో ఉంది. అలాగే సత్యప్రేమ్ కి కథ సినిమాలోను నటిస్తోంది. ఈ చిత్రంలో భూల్ భులయ్య 2 సహనటుడు కార్తీక్ ఆర్యన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. సిద్ధార్థ్ మల్హోత్రాతో కియరా గ్రాండ్ వెడ్డింగ్ తర్వాతా తన కెరీర్ ని యధావిధిగా ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగిస్తోంది. కియారా -సిద్ధార్థ్ 7 ఫిబ్రవరి 2023న జైపూర్ లోని సూర్యగఢ్ ప్యాలెస్ లో వివాహం చేసుకున్నారు. కియారా ఇటీవల ముంబైలో జరిగిన మొట్టమొదటి మహిళల ప్రీమియర్ లీగ్ లో కూడా ప్రదర్శన ఇచ్చింది.



# మళ్ళీ ఇన్నాళ్ళకు తెలుగులో ఆండ్రియా..




విక్టరీ వెంకటేష్ హీరోగా.. హిట్ సినిమా డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో రాబోతున్న సైంధవ్ సినిమా గురించి అందరికీ తెలిసిందే. హీరోగా వెంకీ కి ఇది 75వ చిత్రం. గత నెలలో ప్రారంభమైన ఈ చిత్రం ప్రస్తుతం వైజాగ్ లో చిత్రీకరణ జరుపుకుంటోంది. నిహారిక ఎంటర్టైన్మెంట్ పతాకం పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం హైదరాబాద్లో తొలి షెడ్యూల్ను ఇటీవలే పూర్తి చేసుకుంది.ఈ సినిమాలో వెంకీ పక్కన శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికగా నటిస్తోంది. అలాగే ఆండ్రియా జెరెమియా కూడా ఈ చిత్రంలో కనిపించబోతోంది. ఆమె పదేళ్ల తర్వాత వెంకీ చిత్రంలో నటించనుంది. గతంలో తడాఖా చిత్రంలో నటించి మెప్పించిన ఈ బ్యూటీ తాజాగా సైంధవ్ చిత్రంలోనూ నటించబోతోంది. జాస్మిన్ కనిపించేందుకు సిద్ధం అవుతోంది. ఇదే విషయాన్ని చిత్రబృందం పోస్టర్ ద్వారా వెల్లడించింది.అందులో ఆండ్రియా జెరెమియా గన్ చేతపట్టుకొని బైక్ పై చాలా స్టైలిష్ గా కూర్చొని కనిపించింది. బ్లాక్ కలర్ బ్రా పైనుంచి బ్లాక్ కలర్ డెనిమ్ కోట్ వేసుకొని కోపంగా చూస్తూ అదరగొడుతోంది. 2005లో కందానాల్ ముదల్ అనే తమిళ సనిమాతో సినీ రంగంలో అడుగు పెట్టిన ఈ క్యూట్ బ్యూటీ తెలుగు తమిళ మలయాళ చిత్రాల్లో నటించింది. ముఖ్యంగా యుగానికి ఒక్కడు చిత్రంలో కనిపించి తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. బాలీవుడ్ వర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈ సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుగు పెడుతున్నారు. ఈ చిత్రంలో ప్రతీ పాత్రకు ప్రత్యేకత ఉందని.. చిత్రబృందం చెబుతోంది. అలాగే సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తుండగా.. ఎస్ మణికందన్ కెమెరా మాన్ గా పని చేస్తున్నారు. గ్యారీ బీ హెచ్ ఎడిటర్ గా మరియు అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా కిషోర్ తాళ్లూరు సహ నిర్మాతగా పని చేస్తున్నారు. సైంధవ్ సినిమా మెడికల్ మాఫియా బ్యాక్ డ్రాప్ తో వస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో వెంకటేష్ చాలా పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నాడని సమాచారం. అయితే ఈ సినిమా వెంకీ పాత ప్రేక్షకులను కట్టిపడేయడం ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 22వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతుంది.

# మరో బ్రాండ్ ఆఫర్ కొట్టేసిన సమంత



సెలబ్రెటీలకి స్టార్ ఇమేజ్ ఉండి ఎక్కువ మంది రీచ్ అయ్యే బ్రాండ్ వేల్యూ ఉంటే అలాంటి వారిని కార్పొరేట్ కంపెనీలు తమ ఉత్పత్తులని ప్రమోట్ చేసుకోవడానికి బ్రాండ్ అంబాసిడర్స్ గా పెట్టుకుంటాయి. ఇలా తమ ప్రొడక్ట్ ని ప్రమోట్ చేసేందుకు గాను ఆయా స్టార్స్ కి కోట్ల రూపాయిలు చెల్లిస్తూ ఉంటారు.ముఖ్యంగా క్రికెట్ సినీ సెలబ్రెటీల ద్వారా కార్పొరేట్ ఉపత్తుల'ఉత్పత్తులని మార్కెట్ లో ప్రమోట్ చేసుకుంటూ ఉంటారు. స్టార్ హీరోయిన్ సమంత సౌత్ లో తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె చాలా రకాల ఉత్పత్తులని బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారు. అయితే గత రెండేళ్ల కాలంలో సమంత పెద్దగా ఎండార్స్మెంట్స్ చేయలేదు. మరల ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ గా తనని తాను ఎస్టాబ్లిష్ చేసుకుంటూ దేశవ్యాప్తంగా ఇమేజ్ పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ సాఫ్ట్ డ్రింక్ కంపెనీ పెప్సీ సమంతని బ్రాండ్ అంబాసిడర్ గా పెట్టుకుంది. తాజాగా సమంతతో చేసిన పెప్సీ యాడ్ ని రిలీజ్ చేశారు. ఈ యాడ్ లో డిఫరెంట్ లుక్స్ లో సమంత కనిపిస్తూ పెప్సీ త్రాగమని ప్రమోట్ చేస్తూ ఉంది.పెళ్లి కూతురు గెటప్ నుంచి యాక్షన్ హీరోయిన్ లుక్ వరకు ఇందులో సమంత కనిపించడం విశేషం. పెప్సీ బ్లాక్ ని ముఖ్యంగా ఈ యాడ్ ద్వారా మార్కెట్ లోకి ప్రమోట్ చేస్తున్నారు. మొన్నటి వరకు ఈ పెప్సీ బ్రాండ్ అంబాసిడర్ గా రాకింగ్ స్టార్ యష్ ఉన్నారు. ఇప్పుడు అతని ప్లేస్ లోకి సమంత వచ్చి చేరారు. గతంలో పవన్ కళ్యాణ్ మెగాస్టార్ చిరంజీవి సూపర్ స్టార్ మహేష్ బాబు లాంటి స్టార్స్ సౌత్ లో పెప్సీ బ్రాండ్ ని ప్రమోట్ చేశారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా సమంత పెప్సీ బ్లాక్ బ్రాండ్ ప్రమోటర్ గా ఉండటం విశేషం. ఇక ఈ యాడ్ ద్వారా సమంత నార్త్ మార్కెట్ లోకి ఎంత వరకు రీచ్ అవుతుందనేది చూడాలి.

Printed, Published and Owned by AMULYA PUBLICATION & PRINTERS GRAPHICS HNO 2-19/1, DHARMASAGAR, Thatikayala,Hanumakonda, WARANGAL DIST , Telangana, 506151,Warangal, Telangana, 506151, and Published from H.NO: 2-55/5, Izzath Nagar, WS Colony, Near Ramalayam Temple, Kondapur, Serilingampally, Rangareddy 500084, Telangana State. Editor : Taili Ramakrishna Cell: 8008836669. RNI NO TGTEL/25/A1015,